సూర్య
చిత్తూరు | తిరుపతి
గురువారం | 22 ఫిబ్రవరి 2024 | పేజీలు 10

- కుప్పంలో నేనూ పోటీ చేస్తాం మద్దతు ఇస్తారా
- మహిళలను ప్రశ్నించిన భువనేశ్వరి.
- ఆడబిడ్డలకు ఆర్థిక స్వేచ్ఛ కార్యక్రమంలో మహిళలతో ముఖాముఖి.
- వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర పరిస్థితులు దిగజారాయన్న భువనేశ్వరి.
- అత్యాచారాల్లో ఏపీ నెంబర్ వన్ అయిందని విమర్శలు.
- అరాచకాల గురించి చెప్పాలంటే సంవత్సరాలు సరిపోవని వెల్లడి.

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అర్ధాంగి నారా భువనేశ్వరి బుధవారం కుప్పంలో పర్యటించారు. నిజం గెలవాలి యాత్ర కోసం వచ్చిన నారా భువనేశ్వరి ఆడబిడ్డలకు ఆర్థికస్వేచ్ఛ కార్యక్రమంలో కుప్పం మహిళలతో ముఖాముఖి సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి గురించే చంద్రబాబు అనుక్షణం ఆలోచిస్తారని, నారా భువనేశ్వరి అన్నారు. యువత, మహిళల పురోభివృద్ధికి ఏవిధంగా కృషి చేయాలా అనే తపనే ఆయనలో ఉందన్నారు. 'ఆడబిడ్డలకు ఆర్థిక స్వేచ్ఛ' అంశంపై కుప్పం మహిళలతో నిర్వహించిన ముఖాముఖిలో భువనేశ్వరి పాల్గొన్నారు. చంద్రబాబు పాలనలో ఆడపిల్లలు స్వేచ్ఛగా జీవించేవారని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక భద్రత కరవైందని విమర్శించారు.

n కుప్పం, శాంతిపురం, మేజర్‌న్యూస్ –



## చంద్రబాబు పాలనలో
# ఆడబిడ్డలకు ఆర్థిక స్వేచ్ఛ

కుప్పంలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర.





02 పేజీలో

## నగర పాలక సంస్థ బడ్జెట్ అంచనా
# రూ.274.93 కోట్లు

నగర మేయర్ ఎస్.అముద



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** 2024 –25 ఆర్థిక సంవత్సరంలో నగర పాలక సంస్థకు సాధారణ, మూలధన జమల ద్వారా రూ.274,93,45,236.00 వస్తుండగా, రూ. 265,36,67,946.00 సాధారణ మూలధ నం వ్యయంగా అంచనా వేశారు. నగరపాలక కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం మధ్యాహ్నం నగర మేయర్ ఎస్ అముద అధ్య క్షతన జరిగింది. సహాయ కమిషనర్ గోవర్ధన్, వార్డు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం సభ్యులంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా నగరంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని, వీది. లైట్లు, డ్రైనేజీలో శుభ్రత, దోమల నియంత్రణ వంటి చర్యల కోసం యాక్షన్ ప్లాన్ రూపొందించి చర్యలు తీసుకోవాలన్నారు.

03

**చిత్తూరు నగర పాలక సంస్థ 2024 - 25 సంవత్సరం బడ్జె ట్ అంచనాలను రూ.274.93 కోట్లతో రూపొందించినట్లు నగర మేయర్ ఎస్. అముద చెప్పారు. నగర పాలక సంస్థ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం బుధవారం నగర పాలక సమావేశ మందిరంలో మేయర్ ఎస్.అముద అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ ఆమోదించింది.**

03 పేజీలో



## శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు
# విజయవంతం చేద్దాం

- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

- కార్యనిర్వాహణ అధికారి వీ నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఎంతో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానము పత్రికను, గోడ పత్రిక శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు ఆధ్వర్యంలో శ్రీ మేధా గురు దక్షిణామూర్తి సన్నిధానం వద్ద మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను



## ఎన్నికల విధులలో
# నోడల్ ఆఫీసర్లు బాధ్యత కీలకం

జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ

**తిరుపతి మేజర్ న్యూస్:** 2024 సాధారణ ఎన్నికల నిర్వహణలో నోడల్ ఆఫీసర్లు బాధ్యత కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశం నందు డిఆర్ఓ. పెంచల కిశోర్ తో కలసి 2024 సాధారణ ఎన్నికల కు సంబంధించి నియమించిన నోడల్ ఆఫీసర్ల వారికి కేటాయించిన సహాయక సిబ్బందికి ఎన్నికల లో నిర్వహించవలసిన విధుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024 - సాధారణ ఎన్నికల నిర్వహణలో నోడల్ ఆఫీసర్లు బాధ్యత కీలకమని.నోడల్ ఆఫీసర్లు కు కేటాయించిన విధులను ఎప్పటికప్పుడు సహాయక సిబ్బందితో సమన్వయ చేసుకొని ఎలాంటి పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలన్నారు. తిరుపతి జిల్లా ఏర్పడ్డాక మొదటి సారిగా ఎలక్షన్స్ జరుగుతుందని,జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫేస్ బుక్,ట్విట్టర్, ఇన్స్టగామ్ సోసియల్ మీడియాలో ఎప్పటికిఅప్పుడు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి,జిల్లా ఎన్నికల అధికారి ఇచ్చే చుచనలు అప్ లోడ్ చేయాలని సంబందించిన నోడల్ అధికారిని ఆదేశించారు.

మిగతా 3లో



## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి
# రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుత పద్ధతి లో జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య అన్నారు. బుధవారం

మిగతా 03 ▸▸

# చంద్రబాబు పాలనలో ఆడబిడ్డలకు ఆర్థిక స్వేచ్ఛ.

మొదటి పేజీ తరువాయి

దిశ పేరిట మభ్యపెట్టడం తప్ప, మహిళల రక్షణకు ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. అభివృద్ధిలో రాష్ట్రాన్ని అధః పాతాళానికి దిగజార్చి, గంజాయిలో నెంబర్-1గామార్చేశారని నారా భువనేశ్వరి మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం పరిస్థితి క్షీణించిందని అన్నారు. జగన్ పాలనలో ఏపీని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని, మహిళలపై అత్యాచారాల్లో ఏపీని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టారని నారా భువనేశ్వరి విమర్శించారు.

"ఓ మహిళకు గంజాయి అలవాటు చేసి నలుగురు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారు... ఈ విషయాలపై జగన్ సిగ్గుపడాలి. ఏపీలో 2019 నుండి 2021వరకు 30,196 మంది మహిళలు మిస్ అయ్యారని చట్టసభల్లో వైసీపీ ప్రజాప్రతినిధులు మాట్లాడుకుంటున్నారు. మిస్ అయిన వారిని కనిపెట్టడానికి పోలీసులు, వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదే పరిస్థితిలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఇలా జరిగేది కాదు" అని భువనేశ్వరి స్పష్టం చేశారు.

**ఆయన వల్లే మహిళలు రాజకీయాల్లో ముందుకు వెళుతున్నారు!:-**

కుప్పం నారీమణులకు పేరు పేరునా నా నమస్కారాలు. ఒకప్పుడు స్త్రీని అబలగా చూసేవారు... వారిని వంటింటికే పరిమితం చేసేవారు. స్త్రీలకు గౌరవం, ధైర్యం, హక్కులు ఇచ్చి మహిళలను సమాజంలోకి తీసుకొచ్చిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. 1986లో ఎన్టీఆర్ స్త్రీలకు ఆస్తిలో సమానహక్కును కల్పించి చరిత్ర సృష్టించారు. మహిళలకు తిరుపతిలో పద్మావతి యూనివర్సిటీని తీసుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేశారు. ఆయనవల్లే మహిళలు నేడు రాజకీయాల్లో ముందుకెళుతున్నారు. చంద్రబాబు హయాంలో ప్రతి కిలోమీటరుకు ప్రాథమిక పాఠశాలలు, మూడు కిలోమీటర్లలో అప్పర్ ప్రైమరీ, 5 కిలోమీటర్లకు హైస్కూలు వీటితో పాటు జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారు. చంద్రబాబు తెచ్చిన ఐటీ వల్ల యువత మంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు... వారి కుటుంబాలు బాగున్నాయి. మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్, డ్వాక్రా సంఘాలను చంద్రబాబు ముందుచూపుతో తీసుకొచ్చారు అన్నారు.

**వాటి గురించి చెప్పాలంటే సంవత్సరాలు సరిపోవు!**

జగన్ పాలనలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి చెప్పాలంటే సంవత్సరాలు సరిపోవు. చంద్రబాబు పాలనలో మహిళలు ధైర్యంగా బయట తిరిగేవారు. కానీ, నేడు జగన్ పాలనలో ఆ భరోసా లేదు. ప్రొద్దుటూరులో 6 సంవత్సరాల బాలికపై 60 ఏళ్ల వృద్ధుడు అత్యాచారానికి పాల్పడితే ఆ నిందితుడిని కఠినంగా శిక్షించాలని చంద్రబాబు ఆర్డర్ వేస్తే... ఆ నిందితుడు ప్రాణభయంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. దిశ యాప్, పథకం ద్వారా మహిళలకు రక్షణ ఎక్కడా దొరకడం లేదు. చట్టం కాగితాలకే పరిమితమైంది. మహిళలను మాయ చేయడానికి, మహిళలకు ఏదో చేస్తున్నామని చెప్పుకోవడానికే దిశ పథకాన్ని జగన్ అమలు చేస్తున్నారు. ఒకప్పుడు స్త్రీని అబలగా చూసేవారు..వారిని వంటింటికే పరిమితం చేసేవారు.స్త్రీలకు గౌరవం, ధైర్యం, హక్కులు ఇచ్చి మహిళలను సమాజంలోకి తీసుకొచ్చిన వ్యక్తి అన్న ఎన్టీఆర్.1986లో ఎన్టీఆర్ స్త్రీలకు ఆస్తిలో సమానహక్కును కల్పించి చరిత్ర సృష్టించారు.మహిళలకు తిరుపతిలో పద్మావతి యూనివర్శిటీని తీసుకొచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేశారు..ఆయనవల్లే మహిళలు నేడు రాజకీయాల్లో ముందుకెళ్తున్నారు. చంద్రబాబు తెచ్చిన ఐటీ వల్ల యువత మంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.. వారి కుటుంబాలు బాగున్నాయి.మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్, డ్వాక్రా సంఘాలను చంద్రబాబు ముందుచూపుతో తీసుకొచ్చారు..1997లో బాలికాశిశు సంరక్షణ పథకం ద్వారా ఆడపిల్ల పుడితే ఆ పిల్లకు రూ.5వేలు బ్యాంకు అకౌంట్లో వేసి వారి అభివృద్ధికి నాంది పలికారు.8 నుండి 10వ తరగతి చదివే విద్యార్థినులకు ఉచిత సైకిళ్లు ఇచ్చారు.దళిత మహిళ ప్రతిభా భారతికి ఏపీ చరిత్రలో మొట్టమొదటిసారిగా స్పీకర్ పదవిని ఇచ్చారు.దీపం, డ్వాక్రా రుణమాఫీ, పసుపుకుంకుమ, అమృతహస్తం, నవజాత శిశువులకు బేబికిట్లు, తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్, సామూహిక సీమంతాలు, తల్లికి వందనం, పెళ్లికానుక పథకాలను చంద్రబాబు అమలు చేశారు.చంద్రబాబు మహిళా శక్తి ద్వారా రూ.1,500 18ఏళ్లు నుండి 59సంవత్సరాల వయస్సు వారికి ఇస్తామని హామీ ఇచ్చారు.తల్లికివందనం పథకం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు.దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు.ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఇస్తామని చంద్రబాబు మహిళలకు హామీ ఇప్పటికే ఇచ్చారు.జగన్ పాలనలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి చెప్పాలంటే సంవత్సరాలు సరిపోవు. ఓ మహిళకు గంజాయి అలవాటు చేసి నలుగురు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారు...ఈ విషయాలపై జగన్ సిగ్గుపడాలి.ఏపీలో 2019 నుండి 2021వరకు 30196 మంది మహిళలు మిస్ అయ్యారని చట్టసభల్లో వైసీపీ ప్రజాప్రతినిధులు మాట్లాడుకుంటున్నారు. మిస్ అయిన వారిని కనిపెట్టడానికి పోలీసులు, వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ఇదే పరిస్థితిలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఇలా జరిగేది కాదు.భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ:**

చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో అశువులుబాసిన కార్యకర్తల కుటుంబాలను భువనమ్మ ఓదార్చి, ఆర్థికసాయం అందించడం అభినందనీయం.ఆడబిడ్డలు భర్తలు, కుటుంబ సభ్యులపై ఆధారపడే స్థితి నుండి మహిళలను ఆర్థికంగా నిలబెట్టేలా చేసిన వ్యక్తి చంద్రబాబు. కుప్పంలో పాడిపరిశ్రమ విరాజిల్లుతోంది అంటే కారణం చంద్రబాబు.పూలు, పండ్లు, డ్రిప్ ద్వారా అనేక పంటలు, ఇజ్రాయేల్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించిన వ్యక్తి చంద్రబాబు.మహిళలను ఆర్థికంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు అనేక కార్యక్రమాలతో మనముందుకు వస్తున్నారు..మహిళలంతా ఆశీర్వదించాలి అన్నారు.

**నియోజకవర్గ సమన్వయకర్త, పి.ఎస్ మునిరత్నం మాట్లాడుతూ :**

కుప్పంలోని 66వేల కుటుంబాల్లో కనీసం 40వేల కుటుంబాల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు ప్రణాళికలు తయారుచేయాలని చంద్రబాబు చెప్పారన్నారు.ఎన్నికల్లో చిన్న చిన్న తాయిలాలకు ప్రభావితం కాకుండా భవిష్యత్తును ఆలోచించాలని కోరుతున్నా..చంద్రబాబు విజనరీ లీడర్..చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటే కుప్పం భవిష్యత్తు బాగుంటుంది అన్నారు.కుప్పంలో లక్ష మెజారిటీ వచ్చేందుకు కుప్పం ప్రజలు తమ ఓటును వినియోగించు కోవలని కోరారు.

**ఎమ్మెల్సీ, పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ:**

2004లో అలిపిరి సంఘటన జరిగిన సమయంలో చంద్రబాబు గురించి భువనమ్మ పడిన ఆవేదన వర్ణించలేనిది.కరోనా సమయంలో వైసీపీ ప్రభుత్వం ఎవర్నీ పట్టించుకోని సమయంలో చంద్రబాబు, లోకేష్ ప్రజల్లో తిరిగిన సమయంలో భువనమ్మ ఆందోళన పడ్డారు.వైసీపీ ప్రభుత్వం కరోనా సమయంలో ప్రజలను గాలికొదిలేస్తే, ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఆక్సిజన్ ఇచ్చి ప్రజల ప్రాణాలు కాపాడిన ఘనత భువనమ్మది.వరద వస్తే ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఆదుకున్న ఘనత ఎన్టీఆర్ ట్రస్ట్ నడిపే భువనమ్మది అన్నారు.చంద్రబాబును తప్పుడు కేసుల్లో ఇరికించి జైలులో పెట్టిన సమయంలో భర్తకు కూతవేటు దూరంలో ఉంటూ న్యాయాన్ని గెలిపించేందుకు అనేక పోరాట కార్యక్రమాలు చేశారు.నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు 3,200 కిలోమీటర్లు ప్రయాణం ఇప్పటివరకు చేశారు.కార్యకర్తల పిల్లల్లో చదువుకునేవారు ఉంటే వారిని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చదవించే బాధ్యతలు తీసుకున్నారు.

**ప్రశ్నోత్తరాలు...**

**సరస్వతి:** చంద్రబాబు గారు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళల కోసం 20కిపైగా పథకాలు తెచ్చారు. ఆ నాడే మహిళలను ఆర్టీసీ కండక్టర్లుగా నియమించారు. మహిళలకు ప్రోత్సాహం విషయంలో చంద్రబాబు గారి ఆలోచనలు ఎలా ఉంటాయి?

**జవాబు:** చంద్రబాబుగారి ఆలోచన ఎప్పుడూ ఒక్కటే..మహిళలు ఎందులోనూ తక్కువ కాదు అని. అందుకే ఆయన దళిత మహిళను అసెంబ్లీ స్పీకర్ ను కూడా చేశారు. ఇదొక చరిత్ర..అదేవిధంగా ఆర్టీసీలో మహిళా కండక్టర్ల ఉద్యోగాలు, ఇతర ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యత, ఐటీ తీసుకురావడంతో మహిళలకు అపారమైన ఉద్యోగావకాశాలు, నైపుణ్యశిక్షణ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు, కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం, సబ్సిడీలోన్లు ద్వారా చిన్న చిన్న వ్యాపారాల్లో కూడా మహిళలను ప్రోత్సహించారు. మహిళల గురించి చంద్రబాబుగారి ఆలోచనలు ఒక్కమాటలో చెప్పాలంటే "మహిళలు మగవాళ్లకంటే ఏమీ తక్కువ కాదు...మహిళలు దైనికైనా సమర్థులు..మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారు".

**స్వాతి:** చంద్రబాబు గారు అన్యాయంగా 53 రోజులు జైల్లో ఉన్నారు. ఎప్పుడూ ప్రజలే ప్రాణంగా పనిచేసే ఆయన జైల్లో ఉన్నప్పుడు మీరు ఎలా ధైర్యంగా నిలబడ్డారు. నిజం గెలవాలి అని ఎలా రోడ్డెక్కి పోరాటం చేశారు?

**జవాబు:** చంద్రబాబుగారు ఏనాడూ కుటుంబం గురించి ఆలోచించిన వ్యక్తి కాదు. మా కుటుంబ సభ్యులం ఏనాడూ చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కార్యాలయాలకు గాని, సెక్రటేరియట్ కు గాని వచ్చినవాళ్లం కాదు. చంద్రబాబుగారు ఎప్పుడూ యువత భవిష్యత్తు, స్టేట్ డెవలప్మెంట్, మహిళాభివృద్ధి వంటి అంశాలపై ఆలోచిస్తారు. అలాంటి ఆలోచనల భాగమే స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం. దీనిద్వారా 3,08,425మంది శిక్షణ తీసుకున్నారు..79వేలమంది మంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఇలాంటి కార్యక్రమంలో చంద్రబాబుగారు అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలతో అక్రమ కేసు పెట్టి, 53రోజులు జైల్లో నిర్బంధించారు. రాష్ట్ర యువతకోసం, రాష్ట్ర భవిష్యత్తుకోసం నిలబడిన నాభర్తను వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా అరెస్టు చేసింది. నిజాన్ని కప్పిపెట్టి కక్షసాధిస్తున్నారు..నిజాన్ని గెలిపించాలి..చంద్రబాబుగారు తప్పుచేయలేదు అని సమాజానికి అర్థమయ్యేలా చేయాలని నేను నిజం గెలవాలి అనే పోరాటానికి శ్రీకారం చుట్టాను. నేను ధైర్యంగా రోడ్డుమీదకు వచ్చి పోరాడానంటే అది నా తండ్రి ఎన్టీఆర్, నా భర్త చంద్రబాబాగారి నుండి పొందిన స్ఫూర్తే. నేను ఒక్కదాన్ని రోడ్డుమీదకు వస్తే...నాకు తోడుగా రాష్ట్రంలోని మహిళలంతా రోడ్డుమీదకు వచ్చి పోరాడారు...నిజాన్ని గెలిపించారు.

**వరలక్ష్మి:** చంద్రబాబు గారు ఇంట్లో ఎప్పుడైనా సమయం దొరికినప్పుడు....డైనింగ్ టేబుల్ మీద కలిసి భోజనం చేస్తున్నప్పుడు మీతో ఏ ఏ అంశాలు చర్చిస్తారు. ఆయన ఆలోచనలు, చర్చలు ఎలా ఉంటాయి.

**జవాబు:** చంద్రబాబుగారు ఇంట్లో మాతో కలిసి భోజనం చేసే సమయంలో మాగురించి, మా బాగోగులు గురించి ఏనాడైనా మాట్లాడతారేమో అని అనుకుంటాం. కానీ ఆయన మహిళలకు ఏ కార్యక్రమం చేస్తే బాగుంటుంది? మహిళలకు ఏ రంగంలో ఏ అవకాశం ఇస్తే బాగుంటుంది? ఏ పథకం పెడితే మహిళలకు ఆర్థిక వెసులుబాటు వస్తుంది? యువతకు ఇంకా ఎలాంటి అవకాశాలు, ఉద్యోగాలు, కంపెనీలు, టెక్నాలజీ తీసుకురావాలి? అనే అంశాలే మా డైనింగ్ టేబుల్ మీద చర్చకు వస్తాయి. నేను కూడా మహిళల అభివృద్ధి కోసం నాకు తోచిన సలహాలు, నా ఆలోచనలు నా భర్తతో పంచుకుంటాను. ఆయన మీ మనిషి...మీ గురించి, మీ భవిష్యత్తు గురించి నిరంతరం తపించే వ్యక్తి..ఆయన్ను మీ నుండి ఎవరూ దూరం చేయలేరు...రానున్న ఎన్నికల తర్వాత మహిళల భవిష్యత్తు మరో కొత్త మలుపులు తిప్పాలని నా భర్త, మీ చంద్రబాబుగారు..మంచి మంచి ప్లానింగులతో రెడీగా ఉన్నారు. ఆయన్ను ముఖ్యమంత్రిని చేసుకుని మీ భవిష్యత్తును నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది.

**సౌజన్య, విద్యార్థిని, కళాకారిణి:-** చంద్రబాబు సీఎం అయ్యాక శాస్త్రీయ నృత్యాన్ని ఎలా ముందుకు తీసుకెళ్తారు? ఎలా ప్రోత్సహిస్తారు?బీ-

**సమాధానం:** నేను కూచిపూడి నృత్యాన్ని 11సంవత్సరాలు నేర్చుకున్నాను. వెంపటి చినసత్యంగారు నా గురువు. నాతండ్రి నాకు 2సంవత్సరాలు భరతనాట్యం కూడా నేర్పించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూచిపూడి కళాక్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేశారు. భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకెళ్తారు. చంద్రబాబు అమలు చేయగలిగిన హామీనే ఇస్తారు. హామీ ఇస్తే నెరవేరుస్తారు.

ప్రశ్న: **మమత:** చంద్రబాబు అక్రమంగా అరెస్టు అయిన సమయంలో మీరు ఎలా పోరాడారు?

**భువనమ్మ:** స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో 3వేల కోట్లు అవినీతి జరిగిందని, రూ.300కోట్లు అవినీతి జరిగిందని, రూ.3కోట్లు అవినీతి జరిగిందని ఇష్టమొచ్చినట్లు వైసీపీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. కానీ నేటికీ నిరూపించలేకపోయింది. చంద్రబాబు అరెస్టు సమయంలో జైలులో ఆయన్న కలిసేందుకు వెళ్లినప్పుడు కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవాలని నాకు సూచించారు. చంద్రబాబు అరెస్టు సమయంలో మహిళలు చేసిన పోరాటాలపై అక్రమంగా కేసులు పెట్టి, ఇష్టమొచ్చినట్లు స్టేషన్లలో నిర్బంధించారు. మహిళలపై హత్యాయత్నం కేసులు కూడా పెట్టారు. క్లస్టర్ గా ఏర్పాటు చేసి చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు చెక్కులు ఇవ్వాలని నా స్నేహితులు సూచించారు...కానీ నా మనస్సు ఒప్పుకోలేదు. అందుకే వేలాది కిలోమీటర్లు తిరిగి కార్యకర్తల కుటుంబాలను నేరుగా కలిసి, వారికి అండగా నిలుస్తున్నాను. నాకు మీరే రక్షణ కవచం. అందుకే ధైర్యంగా ముందుకు వెళుతున్నాను. లోకేష్ ను ప్రజల్లోకి వెళితే వైసీపీ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని భయపడ్డాను. కానీ లోకేష్ కు కార్యకర్తలు రక్షణ వలయంగా నిలిచారు.

ప్రశ్న: మాకు ఆవులు, ఫీడ్ సబ్సిడీపై టీడీపీ పాలనలో ఇచ్చారు. నేడు వైసీపీ పాలనలో రావడం లేదు. పాలదిగుబడి తగ్గిపోయింది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే గతంలో అమలు చేసిన పథకాలను కొనసాగిస్తారా?

**సమాధానం:-** గ్రామాల్లో మహిళలు పాడి పరిశ్రమను ఆధారాంగా చేసుకుని బ్రతుకుతున్నారు. వారిని మరింత ప్రోత్సహించడానికే చంద్రబాబు పాడి పరిశ్రమను గతంలో ప్రోత్సహించారు, అనేక సబ్సిడీలు ఇచ్చారు. చంద్రబాబుగారు ముఖ్యమంత్రి అయ్యాక గతంలో అమలు చేసిన పథకాలను కొనసాగిస్తారు. గ్రామస్థాయిలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికే చంద్రబాబు పాడిపరిశ్రమ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారు. మహిళలను వ్యవసాయం, ఇతర రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి చంద్రబాబుగారు.

**జ్యోత్స్య, కొలమడుగు:** మేము గార్మెంట్స్ కంపెనీలో పనులు చేసుకునేవాళ్లం. గతంలో గార్మెంట్స్ ను చంద్రబాబు ప్రోత్సహించారు అందువల్ల మాలాంటి వాళ్ళకు అనేకమందికి ఉపాధి దొరికింది. నేడు ప్రోత్సాహకాలు లేవు. దానివల్ల వాటిలో పనిచేసేవాళ్లకు జీతాలు తగ్గించేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక గార్మెంట్స్ రంగాన్ని ప్రోత్సహిస్తారా?

**సమాధానం:** చంద్రబాబు సీఎం అయ్యాక గతంలో ఇచ్చిన ప్రోత్సాహకాలు ఇచ్చి గిట్టుబాటు అయ్యేలా చూస్తారు. జాకీ కంపెనీని అనంతపురం జిల్లాకు తెస్తే జగన్ ప్రభుత్వం దాన్ని తరిమేసింది. అలాగే అమర్ రాజా బ్యాటరీ కంపెనీని కూడా తరిమేశారు. జాకీ కంపెనీని తీసుకురావడానికి చంద్రబాబు ఎంతో శ్రమ పడ్డారు. యువతకు ఉపాధి కల్పించేందుకు అనేక పరిశ్రమలు తీసుకొచ్చారు. కానీ వైసీపీ ప్రభుత్వం వాటిని దుర్మార్గంగా తరిమేశారు.

**కుప్పంలో నేనూ పోటీ చేస్తా మద్దతు ఇస్తారా మహిళలను ప్రశ్నించిన భువనేశ్వరి**

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అర్ధాంగి నారా భువనేశ్వరి నేడు కుప్పంలో నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టారు. 'ఆడబిడ్డలకు ఆర్థిక స్వేచ్ఛ' అంశంపై కుప్పం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుప్పంలో నాకు మద్దతిస్తారా? చంద్రబాబుకి మద్దతిస్తారా? అంటూ సభికులను సరదాగా ప్రశ్నించారు. చంద్రబాబును 35 ఏళ్లు గెలిపించారు. ఈసారి నన్ను గెలిపిస్తారా? అని అడిగారు. దాంతో, ఆ కార్యక్రమానికి వచ్చిన వాళ్లు ఇద్దరూ కావాలంటూ జవాబిచ్చారు.అలా కుదరదు ఎవరో ఒకరి పేరే చెప్పాలంటూ నారా భువనేశ్వరి కోరారు. అయితే, ఇది తాను సరదాగానే అంటున్నానని చెప్పారు. ప్రస్తుతం తాను చాలా హ్యాపీగా ఉన్నానని రాజకీయాలకు తాను దూరంగా ఉంటానంటూ భువనేశ్వరి స్పష్టం చేశారు. ఎప్పుడూ సీరియస్ చర్చలే కాదని, అప్పుడప్పుడు సరదాగా మాట్లాడుకోవాలని వ్యాఖ్యానించారు.

## ఎన్నికల విధులలో నోడల్ ఆఫీసర్లు బాధ్యత కీలకం

**మొదటి పేజీ తరువాయి**

గతంలో ఎన్నికలు సార్లు ఎన్నికల విధులు నిర్వహించినను,ఎలక్షన్ విధులు కొత్తగానే ఉంటుందని, నోడల్ ఆఫీసర్లు అందరు ఎన్నికల నియమావళి కి సంబందించిన బుక్ ను పూర్తిగా చదువుకొని అవగాహన కలిగివుండలన్నారు.ఎలక్షన్స్ విధులు నిర్వహించే అధికారు పాజిటివ్‌గా ఆలోచించి, ప్రతిది బాధ్యతతో పని చేయాలన్నారు. ప్రతీది ఆన్ లైన్ లోను భద్రపరచాలని, మీ కు కేటాయించిన సహాయక సిబ్బంది తో ఎలక్షన్ విధులకు సంబంధించి పనులుపై వారికి శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల విధుల పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. జిల్లా లోని అధికారులు అందరం కలసి సమన్వయం తో పని చేసి ఎన్నికల నిర్వహణలో జిల్లాకు మంచి పేరు తీసుకువద్దమన్నారు. ఈ సమావేశంలో వివిధ నోడల్ ఆఫీసర్లు వారికి కేటాయించిన సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ బడ్జెట్ అంచనా రూ.274.93 కోట్లు

**మొదటి పేజీ తరువాయి**

అజెండా అంశాలపై సభ్యులు చర్చించారు. గిరింపేట మున్సిపల్ పార్కు స్థలం నందు స్వతంత్ర సమ రయోధులైన మరుదూరు బ్రదర్స్ అయిన పెరియమరుదు, చిన్నమరుదు వారి యొక్క విగ్రహాల ప్రతిష్టకు, ఈ పార్కు కు మరుదూ రు బ్రదర్స్ అయిన పెరియ మరుదు, చిన్నమ రుదు పేరును పెట్టడానికి కౌన్సిల్ ఆమోదిం చింది. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో పీవీకేఎన్ కాలేజ్ నుండి అంబేద్కర్ భవన్ వరకు రోడ్డును కేబీఆర్ మ్యాంగో భవన్ రో డ్డుగా, కట్టమంచి నుండి సాంబయ్య కండిగ వరకు ఉన్న రోడ్డును డా. సీఆర్ రెడ్డి బైపాస్ రోడ్డుగా నామకరణం చేయడానికి, నగర పాలక పరిధిలోని చెరువు వీధిని పొన్నుస్వామి నాయకర్ వీధిగా పేరు మార్చడానికి ఆమో దించారు. నగరపాలక సంస్థకు సంబంధించి కూరగాయల మార్కెట్లు, జంతువధశాల, ఎన్టీ ఆర్ బస్టాండ్, కాసు బ్రహ్మానంద రెడ్డి బస్టాం డ్లకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సం బంధించి ప్రభుత్వం నియమనిబంధనల ప్రకా రం బహిరంగ వేలం నిర్వహించడానికి, అక్రి డేటెడ్ జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సంబం ధించి ఇరువారం గ్రామ రెవెన్యూలో గుర్తిం చిన భూమి భూ స్వభావం తాహసిల్దార్ వారి చే మార్చుటకు కౌన్సిల్ ఆమోదించింది. అజెం డాలోని ఇతర అంశాలపైన కౌన్సిల్లో సభ్యులు చర్చించారు. ఈనెల 29న ఉద్యోగ విరమణ చేయనున్న సహాయ కమిషనర్ గోవర్ధన్ కు శు భాకాంక్షలు తెలిపారు. సమావేశంలో డి ప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కు మార్ రెడ్డి, ఎంఈ గోమతి, మేనేజర్ ఉమామ హేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, ఏసిపీ రామకృ ష్ణుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి**

డిఆర్ఓ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మ మాట్లాడుతూ ఓటర్ల జాబితాను గత నెల 22న విడుదల చేయడం జరిగిందని ఆ తర్వాత పలు దరఖాస్తులు రావడం జరుగుతూ ఉందని వాటికి సంబంధించి క్షేత్రస్థాయి లో విచారణ చేసి నివేదికలను ఎన్నికల కమిషన్ కు పంపడం అనుమతి పొందిన తర్వాత విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలన అర్హత ఉంటే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉంటుందని అన్నారు. పోలింగ్ శాతం పెంచేందుకు క్షేత్ర స్థాయిలో ఈ వి ఎం లపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నుంచి అట్లూరి శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ నుంచి భాస్కర్,పరదేశి,బి ఎస్పీ నుంచి భాస్కర్,సి పి ఎం నుంచి గంగరాజు, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ నుంచి ఉదయ కుమార్, టి డి పి నుంచి సురేంద్ర కుమార్, సూపరిండెంట్ ప్రసాద్ బాబు,ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

**మొదటి పేజీ తరువాయి**

గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోవు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు మార్చి మూడో తారీకు నుండి 16వ తేదీ వరకు అతి వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మార్చి మూడవ తేదీ నాడు సాయంత్రం భక్తక న్నప్పకు అంకురార్పణ మొదలుపెట్టి మార్చి 16వ తేదీ ఏకాంత సేవ వరకు అతి వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలకు కాకుండా ఎవత్ భారతదేశం నుంచి శివ భక్తులు విచ్చేస్తున్నారు కాబట్టి భక్తుల కోసం అన్ని విధాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాలలో విజ యవంతం చేసేందుకు అందరూ కూడా సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరి ఇంట్లో పం డుగల భావించి దేవస్థానం ప్రధాన అర్చకులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, వేద పండితులు,పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు అందరూ కూడా కార్యక్రమంలో భాగస్వామి అవ్వాలి ఈ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరుకు న్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు మున్నా రాయల్, బుల్లెట్ జయశము, కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు చింతామణి పాండు, దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఏఈఓలు ధనపాల్, సతీష్ మాలిక్, లోకేష్ రెడ్డి, టెంపుల్ సూపర్డెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పట్టణ ప్రముఖులు కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, పసుల రమణయ్య, వేలూరు రమేష్, సూరా సురేష్, ధన, కళ్యాణ్, బాలా గౌడ్, సుధీర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలైతే అనం ఆరోపణలు

**భూమన కుటుంబాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదు**

**ఆనంను హెచ్చరించిన వైసిపి సేవాదళ్ అధ్యక్షులు అరుణ్ యాదవ్**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి నగర పరిధిలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓర్వలేక తిరుపతి టిడిపి నాయకుల సహకారంతో నెల్లూరుకు చెందిన ఆనం వెంకటరమణారెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వైసిపి సేవాదళ్ అధ్యక్షులు అరుణ్ యాదవ్ ధ్వజమెత్తారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పడిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలలో తిరుపతి నగరంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి చేపట్టారని, దీనిని జీర్ణించుకోలేని టీడీపీ ఉద్దేశపూర్వకంగా బురద జల్లుతున్నారన్నారు. వ్యవస్థలో లోపాలు ఉంటే చెప్పాలి గాని వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిది కాదని ఆనం వెంకటరమణారెడ్డిని హెచ్చరించారు. అభినయ రెడ్డి గ్రాఫిక్స్ ఏమి చూపడం లేదని, తిరుపతిలో చేసిన అభివృద్ధి కళ్ళముందు ఉంచితే చూడలేని టిడిపి నాయకత్వం ఇలా అసత్య ప్రచారాలు చేయించడం మానుకోవాలన్నారు. ఇదే ఆనం వెంకటరమణ రెడ్డి చంద్రబాబు విషయంలో చంద్రబాబు దొంగ, దొంగ కింద మనం పని చేయడం దౌర్భాగ్యం అని అన్నారని వైసీపీ నాయకురాలు రమణమ్మ ఆరోపించారు. గతంలో ఎంత దోచుకున్నారో తిరుపతిలో టిడిపి నాయకులు ప్రజలందరికీ తెలుసని, తెలిసిన విషయాన్ని పక్కదారి పట్టించేందుకు భూమన కుటుంబం పై ఆరోపణలు చేయడం ఆశాస్పదంగా ఉందన్నారు. గతంలో టిడిపి హయాంలో నీవు చేసిన అక్రమాలు అన్యాయాలు దోపిడీలు ప్రజలకు చెప్పమంటారా అని ప్రశ్నించారు. ఇకనైనా ఆనం వెంకటరమణారెడ్డి స్థాయిని తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. భూమన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని, తగిన స్థాయిలో ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రకాష్, బాబు యాదవ్, నరసింహులు, రాజేశ్వరి, పద్మజ పాల్గొన్నారు.

# స్థలదాత ఆత్మ శాంతించాలంటే.. వారసుల స్థలం వారికే చెందాలి

**- నాడు చెంగారెడ్డి మొండి చెయ్యి**
**- నేడు నారాయణ స్వామి మొండి మాట**



**కార్వేటి నగర్ మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండల కేంద్రం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పేరిట నిరుపేదలు కలిగి ఉన్న స్థలాన్ని ఆక్రమించడం అక్రమమని, దానిని ఆపాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజిల్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ 40 సంవత్సరా లుగా కొంత వ్యవసాయ భూమిని ఏలుబడి చేస్తూ చివరికి ప్రభుత్వ కళాశాలకు అప్పనం గా అప్పగిస్తే చివరికి ఆ కుటుంబానికి జరి గింది. అన్యాయమేనని ఆవేదన వ్యక్తం చేశా రు. నాలుగు ఎకరాలు స్థలం ఇచ్చిన వారికి ఏమి వెలగపెట్టారు అని ఆగ్రహం వ్యక్తం చే శారు. నాడు చెంగారెడ్డి మొండి చెయ్యి చూపి స్తే, నేడు నారాయణ స్వామి మొండి మాట తప్ప గోవిందయ్య వారసులకు న్యాయం జరగలేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత స్థానిక రెవిన్యూ అధికారులు, జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ గోవిందయ్య వారసులకు ప్రస్తుతం వారి అనుభవంలో ఉన్న భూమిని వారికి కేటాయించి, ప్రభుత్వ కళాశాల చుట్టూ, కళాశాల వెనుక వైపు భాగంలో కావలసినంత ప్రభుత్వ భూమి అం దుబాటులో ఉన్నందున, వాటికి బదులుగా స్థల సమీకరణ చేసి, ఇటు ప్రభుత్వ డిగ్రీ కళా శాల అభివృద్ధికి, అటు నిరుపేదల క్షేమాభి వృద్ధికి ఆటంకం కలుగకుండా సమన్యాయం చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నానన్నారు. ఈ సమన్యాయం జరగక పోతే నిరుపేదల పక్షాన ఆమరణ నిరాహార దీక్షకు సతి వెనుకాడబోమని హెచ్చరించారు. స్థానిక కాంట్రాక్టర్‌కు ఏదైనా వ్యక్తిగత బేధాభి ప్రాయాలు ఉంటే దానిని నిరుపేదల మీద చూపించకుండా, ప్రతిదీ మానవతా కోణంలో ఆలోచించి, పేదలకు అన్యాయం జరగకుం డా, ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి పాటుపడా లని హితవు పలికారు. స్థలదాత ఆత్మ శాం తించాలంటే వారసుల స్థలం వారికే చెందా లని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కా ర్యక్రమంలో కార్వేటినగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శులు రాఘ వ, నరేష్, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు, కార్యదర్శి మనీ, కార్వేటి నగర్ మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, కార్వేటి నగర్ మండల ప్రధాన కార్యదర్శి రుద్ర, జి ల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు భాను చంద్రా రెడ్డి, కార్వేటి నగరం టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహేందర్, గ్రామస్తులు ఉన్నారు.

# రాస్, టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరిక్షలు

**కార్వేటి నగర్ మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవ సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం రాస్ ప్రధాన కార్యదర్శి వెంకట రత్నం, డైరెక్టర్ నాగరాజు కార్వేటి నగరం రాస్ వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య పరిక్షలు నిర్వహించారు. టాటా ట్రస్ట్ హాస్పిటల్, తిరుపతి వారి (శ్రీకర్) ఆధ్వర్యంలో బి.పి, షుగర్, హైపటైటీస్, నోరు, రొమ్ము, గర్భ సంచి వంటి ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరిక్షలు నిర్వహిం చారు. అంతకుముందు కాన్సర్ పట్ల మహిళలకు అవగాహన కల్పిం చారు. రాస్ సేవలు గర్వించదగినది అని , వైద్య పరిక్షలు, కంటి ఆప రేషన్, వృతి శిక్షణలు, సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం వంటివి తరుచు నిర్వహిస్తునారని కొనియాడారు. మహిళకు ప్రత్యేకించి ఎన్నో రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తుండడం దీని గమనించి రాస్ సంస్థ వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య ఉచిత వైద్య కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరం అని తెలియజేశారు. మనకు ఎంతగానో ఉపయోగపడుతున్న రాస్ సంఘాలు సభ్యులు కు మాత్రమే కాకుండా వారి కుటుంబాలకి కూడా ఉపయోగపడడం చాలా ఆనందించదగా విషయం అని తెలియజేసారు . తదుపరి టాటా ట్రస్ట్ డాక్టర్. వెంకయ్య బాబు మాట్లాడుతూ రాస్ సంస్థ సహకారంతో గత 2 సంవత్సరం కాలంగా పుత్తూర్ పరిసరాలలో ఈ విధమైన ఆరోగ్య, అవ గాహన కార్యక్రమాలు నిర్వసిస్తునా మని తెలియ జేశారు. సుమారు 120 మంది మహిళలు, పురు షులకు పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, మండల కన్వీనర్ శేఖర్ రాజు డాక్టర్. వెంకయ్య బాబు, బాలాజీ నాయుడు, రాస్ ప్రాజెక్ట్ అధికారి రవి, రాస్ సిబ్బంది ప్రకాష్, ధనలక్ష్మి, సభ్యులు, లీడర్లు పాల్గొనారు.





# నాలుగు గోపురాలు వద్ద క్యూ లైన్ల పరిశీలన

## - దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు, ఈవో

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నాలుగు గోపురాలు వద్ద క్యూలైన్లను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు తగు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్ల వేలాదిమంది భక్తులు మహాశివరాత్రి పర్వదినాన దర్శనానికి విచ్చేసారు. భక్తుల సౌకర్యం కోసం నాలుగు గోపురాలు వద్ద పటిష్టమైన క్యూలైన్లను ఏర్పాటు చేసే దానికి ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సర్వదర్శనం వచ్చే భక్తులకు రెండవ గోపురం నుంచి అనుమతిస్తాము 200 రూపాయల టికెట్లు 500 రూపాయలు టికెట్లు విచ్చేసే భక్తుల కోసం మూడవ గోపురం నుంచి అనుమతిస్తాము. అదేవిధంగా ఫోటో కాల్ మరియు వీఐపీల కోసం నాలుగు గోపురం నుంచి అనుమతిస్తారు. ఎక్కడ కూడా భక్తులకు ఇబ్బందులేకుండా క్యూ లైన్ లో ఏర్పాటు చేసి సర్వదర్శనం వచ్చే భక్తులకు ప్రాముఖ్యత ఇస్తున్నమని తెలిపారు. అదేవిధంగా బూడిది మిట్ట వద్ద ఉన్న ఇళ్లను వాళ్ళు ఒప్పించి రోడ్డు ఏర్పాటు చేసి దేవస్థానానికి వచ్చే వాహనాలన్నిటిని కూడా ఆ గేటు నుండి కైలాస సదన్ గంగ సదన్ వద్దకు మలించి అక్కడ పార్కింగ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. అదేవిధంగా అప్పుడు ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ కూడా తొలగించి వేరే చోట ఏర్పాటు చేసే విధంగా ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వాళ్లకి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నూక రత్నమ్మ , ఏఈఓ ధనపాల్, టెంపుల్ సూపర్డెంట్ నాగభూషణం, ఏఈ వేణుగోపాల్ రెడ్డి, పవన్ కుమార్, శివ కిషోర్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, బాలాజీ, సూర్య ప్రసాద్, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని ఆదరించండి

## - బిజెపి నేత మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనలుతో శ్రీకాళహస్తి పట్టణంలో గల భాస్కర పేట 100 పోలింగ్ బూత్ లో మండల ప్రధాన కార్యదర్శి పూజరి ప్రేమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నేతలతో కలిసి గడపగడపకు వెళ్లి ఓటర్లకు కేంద్ర ప్రభుత్వ నరేంద్రమోదీ సంక్షేమ పథకాలను గురించి తెలియ చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాళహస్తి విజయం మాదే అంటూ కమలనాథులు ఓటర్ చుట్టూ తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేసి, అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్క ఓటరు గుర్తించి "దేశం కోసం మరొక్కమారు నరేంద్రమోదీ కోసం – శ్రీకాళహస్తి అభివృద్ధి కోసం ఒక్కసారి కోలా ఆనంద్ కుమార్ కోసం భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించి కమలం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసి దేశం కోసం, శ్రీకాళహస్తి నియోజకవర్గం కోసం ప్రతి ఓటరు కృషి చేయాలని బీజేపీ నేతలు ఓటర్లను కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని ప్రజలు మార్పుకోరుతున్నారని బీజేపీ నేత అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.డి.బాలాజీ, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, రేణిగుంట మండల పార్టీ అధ్యక్షురాలు జీపాలెం తేజోవతి, మండల ఇంచార్జ్ లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దళితమోర్చా నాయకులు పల్లం చెంగల్రాయలు తదితరులు పాల్గొన్నారు.



# వలంటీర్ వ్యవస్థతోనే ప్రజల వద్దకు పాలన సాధ్యమైంది

## వై.కా.పా రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి



**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండలం లోని మండల పరిషత్ సమావేశ భవనం లో జరిగిన వాలంటీర్ల సన్మాన సభ లో ప్రజల వద్దకే పాలన వాలంటీర్ వ్యవస్థ ద్వారానే సాధ్యమైందని వైకాపా రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. గ్రామ వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి గడపకూ సంక్షేమ పాలన అందించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం లో 215 మంది, మంది వాలంటీర్లు సేవలందిస్తున్నారని భాగ్యలక్ష్మి తెలిపారు. గత ఏడాది అనివార్య కారణాల వల్ల కొందరికే అవార్డులు లభించాయని దీనిపై మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి తో ప్రత్యేకంగా చర్చించడం జరిగిందని కమ్యూనికేషన్ వ్యవస్థ కూడా లేని మా రుమూల పల్లెలకు వెళ్లి సేవలందిస్తున్న వారి ప్రతిభను గుర్తించాలని వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న నేపథ్యంలో ఈ దఫా పనిచేసిన ప్రతి ఒక్కరికీ సేవా మిత్ర వంటి అయినా వచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈసారి అవార్డులకు అమౌంట్ కూడా పెంచడం జరిగిందని సేవా మిత్రాకు రూ.15000 సేవా రత్నాకు రూ.30,000 సేవా వజ్రకు రూ.45,000 పెంచి సత్కరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందన్నారు. మండలంలో ఇద్దరికి సేవా వజ్ర గడ్డంవారి పల్లి సచివాలయానికి చెందిన సుండుపల్లి నగేష్ బాబు, ఎ.లక్ష్మి దేవి లకు సేవా వజ్ర లభించినది. , ఐదుగురికి సేవారత్న చౌడేపల్లికి చెందిన పి.శ్రావణి,ఆమినిగుంటకు చెందినచెక్కల గౌతమి,పుదిపట్లకు చెందినయం.రమాదేవి,చారాల కు చెందిన ఆసాది స్పందన,కొండామర్రి కి చెందిన వై.పద్మా లకు సేవా రత్నా లభించినది. మిగిలిన వారికి సేవ మిత్ర అవార్డులు వరించాయని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకుంటున్న ప్రతి వాలంటీర్ కి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాజుల రామ్మూర్తి, జెడ్ పిటిసి నడింపల్లి దామోదర్ రాజు మండల అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు,యం.పి.డి.ఓ డాక్టర్ వెంకటేశు,ఈ.ఓ.పి.ఆర్.డి కృష్ణవేణి, సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిణమ్మ,వైస్ యం.పి.పి లు సుధాకర్ రెడ్డి ,నరసింహాయాదవ్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కృష్ణారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రా రెడ్డి, సర్పంచులు, భరత్ వరుణ్, ఓబుల్ రెడ్డి,జయసుధ,సోని, విజయకుమారి, భాగ్యలత సరస్వతమ్మ, ఎంపిటిసిలు తొండా శ్రీరాములు, మునెమ్మ, రూపా, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వరదన గోవిందయ్య, రవికుమార్,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధితో తిరుపతి రూపురేఖలు మార్చాం

**ప్రతిపక్షాలు చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పాలి**

**వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ సవాల్**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** గత నాలుగున్నర ఏళ్లలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేసిందో అందరికీ తెలిసిందే. కానీ కేవలం రెండున్నర సంవత్సరంలో తిరుపతిని మహానగరంగా తీర్చిదిద్దుతూ తిరుపతి నగరం రూపురేఖలే అభివృద్ధితో మార్చేశామని ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి స్పష్టం చేశారు. వైయస్సార్ ఎంప్లాయిస్ ఫెరిడేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎస్వీ యూనివర్సిటీలో ఎస్వీయూ ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్, వైఎస్ఆర్సిపి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూ మన అభినయ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గత పాలకుల స్వలాభం కోసం తిరుపతి నగర అభివృద్ధిని అడ్డుకున్నారని, తిరుపతిలో పుట్టు పెరిగిన వాడిగా ప్రతిను సమస్య తెలిసినవాడిగా కేవలం రెండున్నర ఏళ్లలో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 7 ఫ్రీ లెఫ్ట్లు, 5 స్లిప్ వేలు, నగర కూడళ్లను అత్యంత సుందరంగా నగరంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేశామన్నారు. గత పాలకుల తిరుపతి నగరాన్ని ఏం అభివృద్ధి చేశారో... ఎంత అభివృద్ధి చేశారో... ప్రజలకు చెప్పాలని ప్రతిపక్ష నాయకులకు సవాల్ విసిరారు. కేవలం తమ స్వార్థ రాజకీయాలకు కులం పేరు చెప్పి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కరోనా సమయంలో ఏ నాయకుడు చేయని విధంగా వారికి సేవలు చేసి అండగా నిలిచామని, కరోనా కష్టకాలంలో నాయకులు ఎక్కడున్నారో ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చేసరికి ఓట్ల కోసం ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని, పగటివేషగాల లాగా ప్రజల ముందుకు వచ్చి అభివృద్ధి చేశామని చెప్పుకోవడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పగటివేషగాళ్ల ఉచ్చులో పడద్దని, తిరుపత అభివృద్ధి ఏం చేశారు నాయకులను నిలదీయాలని సూచించారు. ఇప్పుడు తనలాంటి నాయకులు అవసరం తిరుపతి ప్రజలకు ఉందని, అందుకే వచ్చే ఎన్నికల్లో కులం పరిస్థితి దాటి అభివృద్ధికి ఓటు వేసి పాతతరం నాయకులను తరిమికొట్టాలని విజ్ఞప్తి చేశారు. టైం స్కేలు, ఎంఎంఆర్ ఉద్యోగులు రిటైర్ తర్వాత చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షలు ఇప్పించే విధంగా వీసీతో చర్చించి అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశానికి 700 మంది ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సమావేశంలో 23వ వార్డు కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, ఇన్చార్జి కొల్లి రఘురామ రెడ్డి, శంకర్, భరత్ రెడ్డి, గౌరీ, లోకేష్, గౌతమి, మఠం గిరి, నాగరాజు, ప్రొఫెసర్లు వివేకానంద రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి ఉద్యోగ నాయకులు పాల్గొన్నారు.

# విచ్చల విడి ఇసుక దోపిడీతో ఏర్పేడు మండలం చిన్నా భిన్నం

## - జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు

**శ్రీకాళహస్తి మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా బుధవారం ఏర్పేడు టౌన్లో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ వినుత కోటా నిర్వహించారు. టౌన్లో ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీ ని, పవన్ కళ్యాణ్ ని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తు కి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది.ఏర్పేడు పేరుకే మండల కేంద్రం అభివృద్ధి శూన్యం, రెండు హైవే లు ఏర్పేడు మీదుగా వెళ్తున్నా కనీసం రోడ్లు బాగా లేవు, డ్రైనేజ్ కాలువలు లేవు, అస్సలు అభివృద్ధి లేదని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ రామిసెట్టి, ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, లోక రాయల్, ప్రధాన కార్యదర్శులు నితీష్ కుమార్, వెంకట రమణ యాదవ్, సురేంద్ర, వంశీ తదితరులు పాల్గొన్నారు.





# నిజం తెలుసుకొని ఆనం మాట్లాడాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఎక్కడో ఎవరో ఏదో చెప్పారని తనకు సంబంధం లేని విషయాలు నెల్లూరుకు చెందిన టిడిపి నాయకుడు ఆనం వెంకటరమణారెడ్డి తనకు టిడిఆర్ బాండ్లు 61.2 కోట్లు వచ్చాయని, తన భూమికి సంబంధించి టైటిల్ లేదని పత్రికలు మీడియా ద్వారా ఆరోపణలు చేశారని, ఆయన వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని తిరుపతి టింబర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కంచి రాము విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కంచి రాము మాట్లాడుతూ ఎక్కడో నెల్లూరులో ఉండే వ్యక్తి తన ఆస్తి 778 అంకణాలు మాస్టర్ ప్లాన్ రోడ్ లో పోగొట్టుకోవడంతో నగరపాలక సంస్థ నుండి 61.2 కోట్లు టిడిఆర్ బాండ్ల రూపంలో తీసుకున్నారని ఆరోపిస్తున్నారని, 61.2 కోట్ల టిడిఆర్ బాండ్లు మార్కెట్లో 30 శాతం విలువతో మాత్రమే అమ్ముడు పోతాయన్న విషయం ఆనం వెంకటరమణారెడ్డికి తెలియకపోవడం బాధాకరమన్నారు. 61 కోట్ల టిడిఆర్ బండ్లు తీసుకున్నారని ఆరోపిస్తున్న ఆనం వెంకటరమణారెడ్డి, ఆయనకే 30 కోట్లకు టిడిఆర్ బండ్లు అమ్ముతానని, ఇందులో ఆయనకే 30 కోట్లు మిగులుతాయి కదా అని చురకలు అంటించారు. తన పిత్రార్జితం ద్వారా వచ్చిన భూమిపై ఎటువంటి రాజకీయ పరిచయాలు లేని నాపై ఆనం వ్యక్తిగత విమర్శలకు దిగడం బాధాకరమన్నారు. విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని ఆనంకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఎంపీ దృష్టికి వరదయ్యపాలెం హరిజనవాడ వీధుల పరిస్థితి

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** వరదయ్యపాలెం మేజర్ పంచాయతీలోని హరిజన వాడలో వర్షం పడినప్పుడు నడవడానికి కూడా వీలుకాని పరిస్థితి ఏర్పడుతుందని,స్థానికులు తిరుపతి ఎంపీ గురుమూర్తి దృష్టికి తీసుకెళ్లారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా శంకుస్థాపన చేసినప్పటికీ,వీధి కాలువల నిర్మాణం చేపట్టలేదని,దానిపై దృష్టి పెట్టాలని ఎంపీ గురుమూర్తికి స్థానికులు కే రమేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.వరదయ్యపాలెం నందు రెండు సచివాలయాలు ఉన్నాయని,అందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 40 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని,అయినప్పటికీ వీధి కాలవల నిర్మాణం భూమి పూజ వరకే నోచుకోవడం బాధాకరమని,తమ ఆవేదనను ఎంపీ కి తెలిపారు.తాను దీనిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, తిరుపతి ఎంపీ గురుమూర్తి హామీ ఇచ్చారు.



# మార్పుతో జగన్ గెలుపు సాధ్యమా..?

### వైసీపీ ప్రభుత్వానికి దంపూరి భాస్కర్ యాదవ్ సూటి ప్రశ్న



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసి, వైసీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ఎమ్మెల్యేల స్థానాలు మార్పుతో వైసిపి గెలుపు సాధ్యమేనా అని సీఎం జగన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్ సూటిగా ప్రశ్నించారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో సిద్ధం హోర్డింగులు ఎవరిని నిధులతో ఏర్పాటు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ముతో భారీ సభలు ఏర్పాటు చేసి ఏ ఉద్ధరించారని మళ్లీ అధికారం కావాలనడం ఎంతవరకు సమంజసం చెప్పాలన్నారు. రాష్ట్రంలో భూములు, ఇసుక ప్రకృతి సహజ వనరులను ఇష్టానుసారంగా దోచుకున్న వైసిపి సర్కారుకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి ఎదురు చూస్తున్నారన్నారు. రాప్తాడు సభకు రాయలసీమ పరిధిలోని ప్రజలను తరలించడానికి ఆర్టిసి బస్సులను వినియోగించుకున్నారన్నారు. జగన్ రాష్ట్రంలో ఏ అభివృద్ధి చేశారో చెప్పాలని చంద్రబాబు విసిరిన సవాల్ ను జగన్ స్వీకరించాలన్నారు. ఓటమి భయంతో జగన్ ఏదేదో చేసేస్తున్నారని, సొంత బాబాయ్ కేసులో పురోగతి లేకుండా నాన్చుడు ధోరణి ప్రదర్శించిన జగన్ కు సొంతవారే ఎదురు తిరుగుతున్నారని అన్నారు. ప్రజలు చంద్రబాబు పారదర్శక పాలనను కోరుతున్నారని, ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలే జగన్ ను మార్చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ రామ్మూర్తి రాయల్, ఆనంద్ యాదవ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హేమంత్ రాయల్, 31వ డివిజన్ అధ్యక్షులు బాలయ్య, జగన్నాథం, ఆముదాల తులసి దాస్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# చట్ట విరుద్ధంగా నిర్మించిన హొటల్ పై చర్యలు తీసుకోవాలి

**- జూ పార్క్ తరలించి ఆ ప్రాంతంలో ఐటి హబ్ నెలకొల్పాలి**
**- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్**

**తిరుపతి మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో కపిల్ తీర్థం వద్ద స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన హొటల్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామణి డిమాండ్ చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హొటల్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చింతామోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ హొటల్ను నిర్మించారని తెలిపారు. కపిలేశ్వర స్వామి ఆలయం ఎదురుగా హొటల్ను నిర్మించడమే కాకుండా, ఆ హొటల్ నిర్వహణను వ్యక్తులకు తక్కువ ధరకు ఇవ్వడం తగదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తమ ప్రభుత్వంలో ఎలాంటి తప్పిదాలు జరగదని ఉపన్యాసం దంచుతుంటారని, అందుకు విరుద్ధంగా తిరుపతిలో స్మార్ట్ స్మార్ట్ సిటీ నిధులతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు ఇవ్వడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తిరుపతి నగరపాలక సంస్థలో అవినీతి రాజ్యమేలుతున్నదని ధ్వజమెత్తారు. పని కావాలన్నా లంచం లేనిదే పని కావడం లేదన్నారు. ప్రభుత్వ అధికారుల వైఖరి కారణంగా సామాన్య ప్రజలు నలిగిపోతున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరికిపోయిందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. తిరుపతి జూ పార్క్ లో ఇటీవల ఒక వ్యక్తిని సింహం దాడి చేసి చంపేసిందని భవిష్యత్తులో అలాంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. అప్పుడెప్పుడో, సువిశాలమైన భూభాగంలో తిరుపతిలో జూ పార్క్ ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఉన్న జూ పార్కును వేరే ప్రాంతాలకు తరలించి ఆ స్థలంలో ఐటి హబ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో, ప్రాంతంలో బీటెక్లు ఎంటెక్లు ఎంబీఏ లు, ఎంసీఏలు చదివిన విద్యార్థులు సరైన ఉద్యోగాలు లేక, ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారని తెలిపారు. నిరుద్యోగ సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు తిరుపతి జూ పార్క్ ను వేరే చోటికి మార్చడమే ఏకైక పరిష్కారం అన్నారు. బిజెపి వైసిపి పాలనలో జర్నలిస్టులు మీడియా సంస్థలపై దాడులు అధికమైందన్నారు. నిజాలు నిక్కచ్చిగా రాసే పాత్రికేయులను కొట్టి, తీవ్రంగా గాయపరచడం ఆక్షేపనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా తప్పులు చేస్తే ధైర్యంగా వార్తలు రాసే స్వేచ్ఛను భారత రాజ్యాంగం మీడియాకు ఇచ్చిందన్నారు. రాజ్యాంగం పట్ల గౌరవం లేని వ్యక్తులే దాడులు చేస్తున్నారని, మండిపడ్డారు. జర్నలిస్టులు, మీడియాసంస్థలకు చెందిన ఆఫీసులపై ఎవరు దాడులు చేసినా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి గౌడ్, తిరుపతి జిల్లా లీగల్ జిల్లా అధ్యక్షులు రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తేజోవతి, ఓ బి సి జిల్లా అధ్యక్షురాలు శాంతి యాదవ్, సేవాదళ్ అధ్యక్షురాలు ముని శోభ, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు అమానుషం..

**దాడికి పాల్పడిన వైసిపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలి**
**నాని నోరుఅదుపులో పెట్టుకుని మాట్లాడాలి**
**జర్నలిస్టులకు రక్షణ చట్టం ఉండాలి : విద్యార్థి జర్నలిస్టు సంఘాల నేతలు డిమాండ్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సమాజంలో నాలుగో స్తంభంగా నిలిచిన జర్నలిస్టులపై దాడులు అమానుషమని విద్యార్థి సంఘం, జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు ధ్వజమెత్తారు. జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ బుధవారం ఎస్వి యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద నుంచి విద్యార్థి సంఘాలు నాయకులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో కలిసి మెయిన్ గేట్ వరకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కొట్టె హేమంత్, ఎన్ ఎస్ యు ఐ నేత మల్లికార్జున్, తెలుగు యువత ఆనంద్ గౌడ్, టీఎస్ఎఫ్ అక్కులప్ప నాయక్, జనసేన విద్యార్థి నాయకులు బాటసారి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని, వెంటనే దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా, రాప్తాడులో ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడి చేసిన వారి మీద హత్యాయత్నం కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని చెప్పారు. దాడులను అరికట్టాల్సిన పాలకులే దాడులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మొన్నటికి మొన్న అమరావతిలో ఇసుక అక్రమ రవాణాపై వార్త రాసినందుకు ఈనాడు రిపోర్టర్ పై, పుట్టపర్తిలో ఈనాడు ఫోటో గ్రాఫర్ పైన, నిన్న రాప్తాడులో సిద్ధం సభ కవరేజ్ కు వెళ్ళిన శ్రీకృష్ణ పైన అధికార వైసీపీ నేతలు దాడి చేయడం దుర్మార్గం అన్నారు. దాడి చేసిన వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి శ్రీకృష్ణ మీద దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యే కోడలి నాని మీడియాతో మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలే నానినీ ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు. దాడులు పునరావతం కాకుండా ఉండాలంటే వెంటనే రక్షణ చట్టాల ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో టిఎన్ఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ గిరిజన విద్యార్థి నాయకులు శివ నాయక్, మహేంద్ర నాయక్, తిరుపాల్, బీసీ విద్యార్థి నాయకులు తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్, చంద్ర నాయక్, సురేష్ నాయక్, హరికృష్ణ, వేణు, జర్నలిస్ట్ సంఘ నాయకులు పాల్గొన్నారు.



# నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబ అభివృద్ధి

**- వైయస్సార్ పార్టీ మహిళా నేత బియ్యపు వాణి రెడ్డి**



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం, పెన్నలపాడు గ్రామంలో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. మరో 2 నెలలలో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి. ముందుగా బియ్యపు శ్రీవాణి రెడ్డికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవతి,ఎంపీటీసీ సుబ్రమణ్యం, సాయిబాబా నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, రంగయ్య నాయుడు, బాల గురవయ్య, మస్తాన్ యాదవ్,అశోక్, చంద్ర, గంగాధరం, పురుషోత్తం యాదవ్, సాయి, చిరంజీవి, జగన్నాధం, వైస్ ఎంపీపీ గెరాట రెడ్డి, చైర్మన్ మణి నాయుడు, కోవి చంద్రయ్య నాయుడు, మురళి యాదవ్, గంగాధరం, చంద్రబాబు, సునీత, నరసింహ నాయుడు, భాస్కర్ నాయుడు, తిరుపాల్, మని, వెంగల్ రావు, సందీప్, చింత రాజేంద్ర, సుబ్రహ్మణ్యం, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డి కుప్పం పర్యటనను విజయవంతం చేయండి



ప్రజా ప్రతినిధులతో మాట్లాడుచున్న పెద్దిరెడ్డి

**చౌడేపల్లి మేజర్ న్యూస్:** ఈ నెల 26 న రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం నియోజక వర్గం శాంతిపురం మండల పర్యటన ను ప్రతిష్టాత్మకం గా తీసుకుని అధికారులు విధులు నిర్వహించాలని వై.కా.పా రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శాంతి పురం పర్యటనకు ప్రజా ప్రతినిధులు సమిష్టి గా బాధ్యత తో పనిచేయాలని బుధవారం రాష్ట్రముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం ముందస్తు ఏర్పాట్లు పై రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన నిమిత్తం పార్టిముఖ్యనాయకులతో మంత్రి వ్యక్తిగత కార్యదర్శి మునితుకారాం కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వై.కా.పా మండలాధ్యక్షులు కూరపర్తి అంజిబాబు మాట్లాడుతూ ...రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కుప్పం నియోజక వర్గం శాంతి పురం పర్యటన స%శీ%దర్భంగా అధికారులు బాధ్యతతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు.ఈ సందర్బంగా జడ్పిటిసి దామోదర్ రాజు మాట్లాడుతూ ఈనెల 26న రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం నియోజకవర్గం శాంతిపురం పర్యటన ను అధికారులందరూ సమష్టి గా పని చేసి విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, యం.పి.టి.సిలు, ప్రజా ప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటికకు స్థలం ఇవ్వండి



**చౌడేపల్లి మేజర్న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం గ్రామ పంచాయతీ గాండ్లపల్లికి చెందిన యస్సి కాలనీకి స్మశాన వాటిక లేదు. గత నాలుగైదు తరాలుగా గ్రామానికి తూర్పున వైపుగల భీడుభూములలో ఎవరైనా చనిపోతే ఖననం చేసేవారమని,ఐతే ప్రస్తుతం సదరు స్థలం మాకు సెటిల్ మెంట్ భూమి అని సదరు స్థల యజమానులు ఇక్కడ ఇకమీదడ స్మశానం గా వాడకూడదని అన్నారని, బుదవారం మండల డిప్యూటీ తాహశిల్దార్ ను కలసి గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్బంగా డిప్యూటీ తాహశిల్దార్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో జాల నాగరాజ,జాల సుబ్రమణ్యం,జాల రెడ్డెప్ప,జాల ఆంజప్ప,బాల గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ కార్యకర్తను పరామర్శించిన జెడ్పీటీసీ



రొంపిచెర్ల, మేజర్ న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్సార్సీపీ కార్యకర్త కిషోర్ ను జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. రొంపిచెర్ల మండల మోడల్ స్కూల్ లో వంట పని చేస్తున్న కిషోర్ గత నెలలో ద్విచక్రవాహన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వున్నాడు. అయితే జెడ్పీటీసీ అతని స్వగృహం వద్దకు వెళ్లి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్సీపీ యూత్ విభాగ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు చైతన్య, బాలకృష్ణ, మోహన్ రెడ్డి, ముని తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సంగ్రామానికి సిద్ధంకండి

**- పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా.**

**ఎన్నికల్లో విజయం మనదే కృష్ణా యాదవ్**



**రేణిగుంట మేజర్న్యూస్:** జరగపోయే సార్వత్రిక ఎన్నికల సంగ్రామానికి సిద్ధంకండి తెలుగూ తమ్ములు అందరూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సిద్ధం కావాలని తిరుపతి పార్ల మెంట్ తెలుగు యువత అధ్యక్షులు అక్షింతల కృష్ణయాదవ్ పిలుపునిచ్చారు. బుదవారం శ్రీకాళహస్తి నియోజికవర్గ రేణిగుంట పట్టణం వై కన్వర్షన్ హాల్లో జరిగిన రేణిగుంట మండల తెలుగు యువత సమావేశం లో ఆయన మాట్లాడుతూఈ కార్యక్రమంలో భాగంగా అక్షింతల కృష్ణయాదవ్ గారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో అధికార పార్టీ ఆగడాలు ఎలా ఎదుర్కోవాలి, అని యువత కు దిశ నిర్దేశం చేసారు. అలాగే రేణిగుంట మండల పరిధిలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గూరించి యువతకు తెలియచేశారు. అనంతరం రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ రేణిగుంట ప్రజలు దాహార్తి తీర్చేందుకు తెలుగుగంగ నీళ్లు తెచ్చి ఇంటింటికి ఇచ్చిన ఘనత,రేణిగుంట మండలం పారిశ్రామిక అభివృద్ధి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కే చెందింది అని, ఇప్పుడు ఇక్కడ స్థానికలు మాత్రమే కాకుండా అనేక ప్రాంతాల నుంచి యువత మహిళలు ఉపాధి పొందుతున్నారు అని పరోక్షంగా ఇంకా చాలా మంది లబ్ది పొందుతున్నారు అని తెలియచేశారు. కానీ నేటి ప్రభుత్వం ఒక్క పరిశ్రమ తీసుకువచ్చిన పాపాన పోలేదు అని, ప్రవేటు పరిశ్రమలో 75% స్థానికులు ఉపాధి ఇస్తాము అని జీఓ ఇచ్చి యువతను మోసం చేసిందని, మెగా డీఎస్సీ అని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదు, యువత దగపడ్డారు అని, ప్రభుత్వ కొలువు కోసం తమ శక్తి మేర ధారపోసి ట్రైనింగ్ తీసుకొని వయోపరిమితి దాటి ఎందరో ఆశలు అడియాశలు అయ్యాయి అని, ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు యువత సిద్ధపడాలి అని తెలియచేశారు. రాబోయే రోజుల్లో తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువతకు 20లక్షలు ఉద్యోగాలు కల్పిస్తాం అని 3000 కిలోమీటర్ల పై మేర పాదయాత్ర చేసిన మన యువ నాయుకుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చెప్పిన విషయాన్ని యువతకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి గజేంద్ర రెడ్డి, రేణిగుంట మండల తెలుగు యువత అధ్యక్షులు బాలాజీ రేణిగుంట మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ మరియు తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# నాల్గవ ఏడాది వాలంటీర్ లకు అవార్డుల ప్రదానం

వరదయ్యపాలెం,మేజర్ న్యూస్: వరుసగా నాలుగవ ఏడాది ఉత్తమ గ్రామ,వార్డు సచివాలయ వాలంటీర్లకు(1) సేవామిత్ర, (2)సేవారత్న, (3) సేవా వజ్ర అవార్డుల ప్రధానం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు జరిగే ఈ పురస్కారాల ప్రధాన కార్యక్రమాన్ని15-2-2024న గుంటూరు జిల్లా,ఫిరంగిపురం లో లాంచనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన విషయం విధితమే!అందులో భాగంగా బుధవారం నాడు వరదయ్యపాలెం మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంకు తిరుపతి ఎంపీ గురుమూర్తి పాల్గొని అవార్డులు అందజేసి, సత్కరించారు. వైసీపీ నియోజకవర్గం, మండలం నాయకులు పాల్గొన్నారు. ఇందులో వరదయ్యపాలెంమండలంకు సేవావజ్ర అవార్డు దక్కలేదు. (2)సేవా రత్నకు ఐదుగురు అర్హత సంపాదించారు. అందులో మరద వాడ నుండి గంగా భవాని,కారిపాకం నుండి సుశీల,కదూరు నుండి భార్గవి,కాంబాకం నుండి శ్రావని,చావాలిలింగమనాయుదుపల్లి నుండి పూల దాక్షాయిని,ఎంపికయ్యారు.(3)సేవా మిత్ర,దీనికి మిగిలిన అందరూ అర్హులే.పేదలకు మంచి చేసే యజ్ఞంలో వాలంటీర్ల సేవలు చిరకాలం కొనసాగేలా,వారిని మరింతగా ప్రోత్సహిస్తూ ఇప్పటివరకు ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచి అందిస్తున్న జగనన్న ప్రభుత్వం.సేవావజ్ర గతంలో 30000 /- ఇప్పుడు 45000 /-,సేవా రత్నం గతంలో 20000/-,ఇప్పుడు 30000/-,సేవా మిత్ర గతంలో 10000 /-,ఇప్పుడు 15000 /-.ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 2,55,464 మందికి మొత్తంగా 392.05 కోట్లు నగదు పురాష్కారాలు అందుకుంటున్నారు.కాగా వరదయ్యపాలెం మండలంలో వాలంటీర్ కు వందనం కార్యక్రమంకు మండలంలో 259 మంది వాలంటీర్ లకు గాను 160 మంది మాత్రమే హాజరు కావడం,మిగిలిన 90 మందికి పైగా వాలంటీర్ లు వివిధ కారణాల చేత గైర్ హాజరు కావడం పట్ల ఓ వైసీపీ నాయకుడు ఆవేదన వ్యక్తం చేసాడు.మొదటి స్థానంలో సేవావజ్రకు ఎంపిక కాక పోవడం,రెండవ స్థానంలో సేవా రత్న కు ఐదుగురు ఎంపిక కావడం,రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వాలంటీర్ సేవలకు నిలువుటద్దం.ఈ సందర్బంగా వాలంటీర్ లకు అవార్డులు అందజేసి,శాలువాతో సత్కరించారు.వక్తలు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డిని,ప్రభుత్వ పనితీరును ప్రశంసలతో ముంచెత్తారు.ప్రతి ఒక్కరూ జగన్ మోహన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని,గెలిపించాలని కోరడం, సత్యవేడు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త నూకతోటి రాజేష్ ను మండలంలోని అధికారులకు, వాలంటీర్ లకు,వైసీపీ నాయకులకు వేదిక నుండే పరిచయం చేయడంతో ప్రభుత్వం కార్యక్రమం,ఓ రాజకీయ పార్టీ కార్యక్రమంలా మారింది.



# ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ గా బాధ్యతలు - మిద్దెల హరి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ గా మిద్దెల హరిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. బుధవారం బుధవారం ఆర్టీసీ బస్సు భవన్ కేంద్ర కార్యాలయం విజయవాడ యందు ఆర్టీసీ చైర్మన్, ఆర్టీసీ ఎండి బోర్డు సభ్యుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు, బోర్డు సమావేశం ఉన్నందున ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ నియమకాని బోర్డు సమావేశంలో చేర్చి మిద్దెల హరి బాధ్యతలు స్వీకరించడమైనది . మిద్దెల హరి ని ఆర్టీసీ చైర్మన్ ఏ మల్లికార్జున్ రెడ్డి బోర్డు సభ్యులు బోర్డుడైరెక్టర్లు సన్మానించిఅభినందనలు తెలిపారు. బోర్డు సమావేశంలో పాల్గొన్న మిద్దెల హరి ఆర్టీసీ అభివృద్ధిపైమాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రముఖపుణ్యక్షేత్రం అయినందువలన ఆర్టీసీ బస్టాండ్ ను ఆధ్యాత్మిక రూపంలో మార్పు చేయుటకు కావాల్సిన నిధులు కోరగా, మరి కొద్ది రోజుల్లో ఆంధ్రప్రదేశ్ సీఎం చేతుల మీదుగా 200 బస్సులు ప్రారంభిస్తారని తెలపగా ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తికి కొన్ని బస్సులు కావాలని కోరగా తిరుపతిలో రెండవ బస్టాండ్ నిర్మించుటకు ప్రణాళికలను రూపొందించాలని కోరగా ఆర్టీసీ చైర్మన్, ఎండి సానుకూలంగా స్పందించారు. ఆర్టీసీ సంస్థలో ఉద్యోగాలు కొరత ఉండటం వలన కొత్త సిబ్బందిని నియమించాలని సమావేశంలో కోరగా దాన్ని కూడా సానుకూలంగా స్పందించారు. దీంతో పాటు ఇతర అంశాలపై కూడా చర్చించారు. బోర్డు సమావేశం అనంతరం మిద్దెల హరి మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ గా నాకు అవకాశం కల్పించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.





# ఘనంగా మాతృభాషా దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని సందర్భంగా రాయలసీమ రంగస్థలి కళాకారులు బుధవారం తెలుగు తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయంగా ప్రాంతీయ భాషల పరిరక్షణ కోసం 1999 ఫిబ్రవరి 21న స్థానిక భాషల పరిరక్షణ కోసం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ప్రకటించిందని గుర్తు చేశారు. దేశభాషలందు తెలుగు లెస్స అని ఎందరో మహానుభావులు కీర్తించారు. ఇతర భాషల పైన పట్టు పెంచుకోవడం మంచిదే అని అయితే మాతృభాష తెలుగు ను మాత్రం మరవకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి గౌరవ సలహాదారు సుబ్రహ్మణ్యం యాదవ్, ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కార్యదర్శి కన్నప్ప రెడ్డి గారి కేశవరెడ్డి, రంగస్థలం ప్రతినిధు లు చంద్రబాబు నాయుడు, కామేష్, బాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేడు ఎస్వీయూలో ఉద్యోగమేళా

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో గురువారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కార్యాలయ అధికారి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఉద్యోగ మేళాకు పది ఐటి ఇంటర్ డిగ్రీ బిటెక్ అభ్యర్థులు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 7989810194 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజలు



**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు బీసీల రౌండ్ టేబుల్ సమావేశం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసి కుల సంఘ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం గురువారం శ్రీబాలాజీ కెమిస్ట్ భవన్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కల్లూరు నాగరాజ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల రాజ్యాధికార దిశగా ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకోబడతాయని, ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండల స్థాయి నుంచి నియోజకవర్గ అధ్యక్షులు వరకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిరణ్ కుమార్ గౌడ్, ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. ముందుగా బీసీ మండల్ విగ్రహానికి నివాళులర్పించి అక్కడ నుంచి ర్యాలీగా సభ ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. ఈ సభకు ప్రతి బీసీ హాజరై బిసి సత్తాను చాటాలని కోరారు.

## ప్రొఫెసర్ దేవప్రసాద రాజుకు శాస్త్రవేత్త సేతు గుణశేఖరన్ పురస్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ బి.దేవ ప్రసాదరాజు ప్రతిష్ఠాత్మక శాస్త్రవేత్త మధుమునైవార్ సేతు గుణశేఖరన్ పురస్కారానికి ఎంపికయ్యారు. భౌతిక శాస్త్రానికి సంబంధించిన బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో ప్రొఫెసర్ దేవ ప్రసాదరాజు చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రకటించారు. తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా కట్టేరిలో గల శ్రీవిద్యా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛం, ధ్రువీకరణ పత్రం అందజేసి ప్రొఫెసర్ దేవప్రసాద రాజును ఘనంగా సత్కరించారు. ఎస్వీయూలో వివిధ విభాగాలలో ఆయన సేవలందించారు. ప్రస్తుతం ఏపీ రీసెట్-2024 కన్వీనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ శాస్త్రవేత్త సేతు గుణశేఖరన్ పురస్కారం స్వీకరించడం పట్ల పలువురు ప్రొఫెసర్ దేవప్రసాద రాజును అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు పొందాలని ఆకాంక్షించారు.

# పంచాయతిలో పాలకమండలి తీర్మానాలు, ఆమోదాలతోనే పనులు

- శెట్టిపల్లి పంచాయతీ న్యూ మంగళం సర్పంచ్ వీరమ్మ



**మంగళం మేజర్ న్యూస్ :** తిరుపతి పరిధిలోని శెట్టి పల్లి పంచాయతిని శెట్టిపల్లి, ఉప్పరపాలెం, సిఆర్ఎస్ లను కార్పొరేషన్ లో విలీనం చేయడం జరిగిందని, ఆ తర్వాత విభజనలో భాగంగా మంగళం గ్రామం, మిట్ట గాంధీపురం, చెన్నై గుంట, భగత్ సింగ్ కాలనీ, సప్తగిరి లేఔట్స్ తో కలిపి కొత్తగా న్యూ మంగళం పంచాయతీ ఏర్పడిందని ఆమె తెలిపారు. అయితే పాలక మండలబాడీ అలాగే ఉంచి, గౌరవ సభ్యులుగా కొనసాగాలని జీవోలో ఉందని ఆమె తెలిపారు . అయితే పంచాయతీలో ఉన్న కొంతమంది వార్డు సభ్యులు తమ తీర్మానం లేకుండా సర్పంచి పంచాయతీ పరిధిలో పనులు చేస్తున్నారు అనడం అవాస్తవం అని, ఈ పనులకు సంబంధించి పంచాయతీలోని గ్రామసభనందు పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు, అందరి సమక్షంలో పంచాయతీ తీర్మానం తీసుకొని పనులు చేపట్టామని ఆమె తెలిపారు. అదేవిధంగా సుధాకర్ మాట్లాడుతూ సప్తగిరి కాలనీలో నూతనంగా ఏర్పడిన సచివాలయం నికి రావడానికి అర్జీదారుల ,స్థానిక ప్రజల అవసరాల కొరకు, అలాగే అక్కడ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల రాక కొరకు, తో పాటు అక్కడ వర్షం పడితే వృద్ధులు, చిన్నవారు నడవడానికి చాలా అవస్థలు పడుతున్నారని, అంతేకాకుండా అపార్ట్మెంట్స్ ఉన్న సప్తగిరి లేఅవుట్స్ స్థానికులు అన్ని రకాల పనులు పంచాయతీకి చెల్లిస్తున్నారని దీంతో అక్కడ రోడ్డు నిర్మాణం చేపట్టామని అన్నారు. పంచాయతీలో అభివృద్ధిని చూసి ఓర్వ లేక కొంతమంది అవాస్తవాలు చెబుతున్నారని ఖండించారు.



## మార్పును కర్తవ్యంగా మార్చేదే రెడ్ బుక్ డే

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** మార్పును కర్తవ్యంగా మార్చేదే రెడ్ బుక్ డే అని సిపిఎం సీనియర్ నేత, రిటైర్డ్ ప్రొఫెసర్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఎస్ఎం షరీఫ్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో బుధవారం రెడ్ బుక్ డే ను నిర్వహించారు. రెడ్ బుక్ డే ఆవశ్యకతను కార్యకర్తలకు విశదీకరించి చెప్పారు. రెడ్ బుక్ డే లక్ష్యాలను, కర్తవ్యాలను ప్రజాక్షేత్రంలోకి ఎలా తీసుకెళ్లాలో సూచన చేశారు. నేటి భారత రాజ్యాంగ యంత్రాంగం పెట్టుబడి దారి వ్యవస్థ కబంధ హస్తాల్లో చిక్కుకొని ఎలా పతనమవుతుందో వివరించి చెప్పారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న మోడీ లాంటి నియంతలను ఎదుర్కోవాలంటే ప్రజలందరూ రెడ్ బుక్స్ చదివేలా చైతన్య పరచాలని సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు హరినాథ్, నాయకులు ఒ. వెంకటరమణ, గంధం మణి, పెనగడం గురవయ్య, రాజా, చందన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి వర్సిటీలో ముగిసిన వర్క్ షాప్

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : గణిత విభాగం ద్వారా మ్యాథమెటికల్ టెక్నిక్స్, కంప్యుటేషనల్ టూల్స్‌లో హ్యాండ్స్-ఆన్ ఎక్స్‌పీరియన్స్ అనే అంశంపై విశ్వవిద్యాలయం రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో జరిగిన జాతీయ వర్క్ షాపు బుధవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొ.ఎస్.శ్రీనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బయోఫ్లూయిడ్ ప్రత్యేకించి రక్తప్రసరణ అనే అంశంపై వివరించి వర్క్ షాపు ఏర్పాటు పై నిర్వాహకులను అభినందించారు. ప్రొ.ఎమ్.ఎన్.జగదీష్ కుమార్ జాతీయ సదస్సు శీర్షకంపై, గణితశాస్త్రంలో అనేక గొప్పవిషయాలున్నాయని, వాటిపై చర్చాగోష్ఠులను నిర్వహించి అందులోని నిగూఢజ్ఞానాన్ని భావితరానికి అందించవచ్చన్నారు. అనంతరం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్ ప్రొ.టి.వి.రాఘవాచార్యులు మాట్లాడుతూ గణితవిషయంలో బీజం మాత్రం సంస్కృతభాషలోనే వివరించడం జరిగిందని తెలియజేశారు. సంస్కృత భాష సర్వభాషలకు మూలమని వివరించారు. అనంతరం గణితవిభాగం అధ్యక్షులు ప్రొ.వి.రమేష్ బాబు వక్తలను, భాగగ్రహీతలను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 50 మంది పైగా గణితశాస్త్ర, కంప్యూటర్ విశ్లేషకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గణితవిభాగం ఆచార్యులు డా.ఎ.చందూలాల్, డా.శంకర్ నాయక్, వివిధ విశ్వవిద్యాలయాల నుండి అధ్యాపకులు, విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల ఆచార్యులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీలు తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తిలో మైనారిటీల మద్దతు ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి ఉంటుంది. మైనార్టీల సంక్షేమం కోసం ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. కాబట్టి ప్రతి ఒక్క మైనార్టీ సోదరుడు కూడా ఎప్పటిలాగే ఈసారి కూడా తమ యొక్క మద్దతు తెలుగుదేశం పార్టీకి చూపుతారని అదేవిధంగా మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలను మైనార్టీల కోసం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీని ఆదరించండి-డాక్టర్ థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ థామస్ కోరారు. బుధవారం మండలంలోని ధర్మా చెరువు గ్రామంలో మన ఇంటికి మన థామస్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరుగుతోందని, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ మార్పును కోరుకుంటున్నారని ఆయన అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం ద్వారా ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందని ఆయన అన్నారు. ధర్మా చెరువులో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, కరపత్రాలు పంపిణీ చేశారు. మహిళలు థామస్ కు హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కామసాని లోకనాథ్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, తెలుగుదేశం నాయకులు బీగాల రమేష్, గుండయ్య, చంగల్రాయ్ యాదవ్, చాణిక్య ప్రతాప్, రాజశేఖర్ వర్మ, కుమార్, వెంకటరమణారెడ్డి, రజిని, శివరాం యాదవ్, నరసింహ యాదవ్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు



ధర్మా చెరువులో థామస్ కు తిలకం దిద్దుతున్న మహిళ



# టిడిపి హయాంలోనే విశ్వబ్రాహ్మణులకు ఆదరణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విశ్వబ్రాహ్మణులకు చేయూతనందించి చేతివృత్తిదారులందరకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందజేసి ఆదుకున్నారని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేజర్ల మనోహర్ ఆచారి తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన సుమారు 22 లక్షల మంది కుటుంబాలు ఉన్నాయని, వాటిలో ఎక్కువ మంది చేతివృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్ ఏర్పాటుచేసి నిధులు ఇవ్వకుండా చేశారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీఆర్ విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన బ్రహ్మానంద గారిని స్పీకర్ గా చేశారని, మధుసూదనాచారి ని ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. పాదయాత్రలో జగన్ విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ పదవి మాట ఇచ్చి మాట తప్పారన్నారు. స్వర్ణకారులకు మంగళ సూత్రాలు తయారు చేసే పెంటెంటు రైతు జీవో ఇస్తానని మాట చెప్పి మాట తప్పన నేతగా జగన్ నిలిచారన్నారు. తెలుగుదేశం ఏర్పాటుచేసిన సాధికారక కమిటీ తో టిడిపి యువ నాయకులు లోకేష్ ఇవ్వగలం పాదయాత్రలో విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టి శాసనమండలికి పంపుతామని భరోసా ఇచ్చారని తెలిపారు. విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన మాటను సీఎం జగన్ నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో తమ విశ్వబ్రాహ్మణ సత్తా చాటుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు అన్నమలై ఆచారి, సుబ్రహ్మణ్యం ఆచారి, రామచంద్ర ఆచారి దేవరాజుల ఆచారి, ఎం నారాయణ ఆచారి, పాండు ఆచారి, కనకాచారి, వీరాచారి పాల్గొన్నారు.

# తెలుగుభాషా సేవా పురస్కారం అందుకున్న ప్రజా కళాకారుడు మద్దెల సుబ్రహ్మణ్యం



**గంగవరం మేజర్ న్యూస్:** పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ – డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆంధ్ర లొయోల కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలోని లొయోల కళాశాల నందు అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు "తెలుగు భాషా సేవా పురస్కరాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. అవార్డు పలమనేరు నియోజకవర్గం కు చెందిన మద్దెల సుబ్రమణ్యంకు ప్రజా కళాకారుడుగా ప్రముఖ డాక్టర్ సమరం చేతుల మీదగా అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా సమరం మాట్లాడుతూ పిల్లలు పసిప్రాయంలో మాతృభాష ద్వారా నేర్చుకోవడం మొదలు పెట్టి, తరువాత మరోభాష నేర్చుకుంటే వారి విద్యా జీవితం ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగుతుందని వివరించారు. సభాధ్యక్షులు వేముల హజరత్తయ్య మాట్లాడుతూ తెలుగు భాష ఎంతో తియ్యనైనది. ఎందరో మహానుభావులు దేశ భాషలందు తెలుగు లెస్స అని పలికారని తెలుగు భాష గొప్ప తనాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, గాంధీ నాగరాజన్, డాక్టర్ కోలా శేఖర్, కిరణ్ కుమార్, రాయప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సదర్వా 2కే24 టీజర్ విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో మార్చి 12, 13 తేదీలలో నిర్వహించే "సదర్వా 2కె 24" నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం మహిళా వర్సిటీలో సదర్వా 2కే24 ఈవెంట్ టీజర్‌ను ప్రొఫెసర్ పి.మల్లికార్జున, డైరెక్టర్, ప్రొఫెసర్ పి.సత్యనారాయణ విడుదల చేశారు. వివిధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల కోసం నిర్వహించబడే జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ పోటీలు ఈ సాంకేతిక ఉత్సవం పేపర్ ప్రెజెంటేషన్లు, పోస్టర్ ప్రెజెంటేషన్లు, క్విజార్డ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, టెక్నికల్ గేమ్‌లను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ టి.లక్ష్మీ ప్రశాంతి, కో–కన్వీనర్ యస్. విష్ణు ప్రియ, విద్యార్థి కన్వీనర్ అమృత, విద్యార్థి, కో–కన్వీనర్ రాజేశ్వరి, ఇసిఇ విభాగం కో–ఆర్డినేటర్ బి.మాధవి, ఈసీఈ స్టాఫ్ పాల్గొన్నారు.



# ప్రజలకు నిజాలు తెలుస్తాయని మీడియాపై దాడులు

- జగన్‌ను సాగనంపేందుకు ప్రజలందరూ సిద్ధం
- టీడీపీ ప్రభుత్వం వస్తే జర్నలిస్టు చట్టం తెస్తాం
- తిరుపతి టీడీపీ నరసింహా యాదవ్



**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే వైసీపీ ప్రభుత్వంలో చేసిన దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలు ప్రజలకు తెలుస్తాయని, పథకం ప్రకారమే వైసిపి ప్రభుత్వం జర్నలిస్టులపై దాడులు చేస్తున్నారని తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆరోపించారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఫోర్త్ ఎస్టేట్‌గా చెప్పబడే మీడియాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భయభ్రాంతులకు గురి అయ్యేలా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులకు తెగబడుతూ అభద్రతా భావాన్ని కలిగిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను, కార్మిక గొంతుకలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే కీలకమైన మీడియా రంగంపై నేడు వైసీపీ మూకల దాడులు ఓ పథకం ప్రకారమే జరుగుతున్నాయి అన్న వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నింటినీ తన ఆధీనంలోకి తీసుకొని చివరికి మీడియాను సైతం భయభ్రాంతులకు గురి చేసేలా వైసిపి మూకలను రెచ్చగొట్టి దాడులకు తెగబడేలా ఉసుగొలుపుతున్నారు. జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టు రక్షణ చట్టం తీసుకొస్తామని, ఈ నిర్ణయాన్ని మేనిఫెస్టోలో పెట్టేలా అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. గత టిడిపి హయాంలో సాక్షి పత్రికలపై ఎన్నడైన దాడులకు పాల్పడ్డారని, వైసీపీ ప్రభుత్వ నాలుగున్నర ఏళ్ల హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఆఖరికి మీడియాపై కూడా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికలలో కేంద్ర బలగాలతో జరపాలని, జర్నలిస్టు శ్రీకృష్ణపై జరిగిన దాడుల్లో గవర్నర్ నివేదిక ద్వారా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కో రారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, సీనియర్ టిడిపి నాయకులు పూక విజయ్ కుమార్, సుధాకర్ రెడ్డి, నాగ ప్రతాప్, మనోహర్ ఆచారి, కుమారెమ్మ, మునికృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** తెలుగు అధ్యయన శాఖ, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, సెట్విన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సెమినార్ హాల్ హ్యూమానిటీస్ బ్లాక్ లో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి తెలుగు శాఖాధ్యక్షులుగా డా.వై సుభాషిణి విచ్చేసి మాట్లాడుతూ భిన్న ప్రాంతాలలో భిన్న భాషల వారు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకుంటామని, దేశీయ భాషలను సంరక్షించడము, జీవిత కాల అభ్యాసాలను ప్రోత్సహించడానికి తెలుగు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య పి.కుసుమకుమారి పూర్వ ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణదేవరాయ



విశ్వవిద్యాలయం మాట్లాడుతూ భాషను చాలా గొప్పదిగా తెలుపుతూ భాష సహకారం వ్యక్తీకరణ రెండూ భావవ్యక్తీకరణ చేయాలని తెలిపారు. భాషలో విని, మాట్లాడడం, రాయడం, అర్థం చేసుకోవడం వంటివి ముఖ్యమైన సాధనాలన్నారు. పిల్లలకు తెలుగు పద్యాలు చదివించాలని సందేశం ఇచ్చారు. సెట్విన్ మేనేజర్ డాక్టర్ మోహన్ రెడ్డి విశిష్ట అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలుగు భాష వైశిష్ట్యాన్ని వివరిస్తూ ప్రస్తుత విద్యార్థులు భావితరాల వారికి తెలుగు విలువలను కాపాడడానికి తోడ్పడుతుందని తెలిపారు. యువత పై చదువుల నిమిత్తం ఉద్యోగరీత్యా ఆంగ్లం మీద పట్టు అవసరమని, తెలుగు భాష అంతరించిపోతున్నదని దానిని కాపాడుకోవడం ఎంతైనా అవసరమని ఆయన తెలిపారు. తెలుగు భాషోద్యోమ సమితి కార్యదర్శి డాక్టర్ దామోదరం మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్థాపించిన మహిళా విశ్వవిద్యాలయంలో చదువుకోవడం ఆనందదాయకమన్నారు. జననీ జన్మభూమి స్వర్గానికంటే మించినదని, మాతృ సంస్కృతిని, దేశాన్ని పరిరక్షించుకోవాలని వారు ఆశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవిత్వా రచన పోటీలలో ఏ.ప్రనూష (ప్రథమ),జి.వాణి (ద్వితీయ), పి.మనమ్మ (తృతీయ), కే. తేజేశ్వరి, వ్యాసరచన పోటీలో జి . శ్రావణి(ప్రథమ), గంటా వాసవి(ద్వితీయ), కే.మానస(తృతీయ), సి.సోనియా బహుమతులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి యువశ్రీ, డాక్టర్ మాధవి, డాక్టర్ అనూరాధ, వివిధ శాఖల విద్యార్థి, పరిశోధక విద్యార్థినులు పాల్గొన్నారు.

# సరదా వ్యాఖ్యలపై రాజకీయమా.?

**కుప్పం, మేజర్‌న్యూస్:** నారా భువనేశ్వరి వ్యాఖ్యలను వక్రీకరించడం వైసిపి నీచ రాజకీయానికి నిదర్శనం అని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ శాంతిపురంలో మహిళల ఆర్థిక స్వేచ్ఛ అన్న అంశం మీద మాట్లాడుతూ సరదాగా చేసిన వ్యాఖ్యలను వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారన్నారు. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు కుటుంబానికి ఆత్మీయ బంధం ఉందన్నారు. కుప్పం నియోజకవర్గంలో నిజం గెలవాలి కార్యక్రమం విజయవంతం కావడంతో వైసిపి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.సీఎం కుప్పం పర్యటన కోసం వైసిపి హడావిడి చేస్తుందన్నారు.హంద్రీనీవా కాలువలో నీళ్లు రాకపోయినా మోటర్లు పెట్టి నీళ్లు మళ్లించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.హంద్రీనీవా కాలువ పనులు ఇంకా పూర్తికాకనే నీళ్లు ఎలా ఇస్తారు అన్నారు.కర్నూలు అనంతపురం కు వెళ్లాల్సిన నీళ్లను మళ్లించి మోటార్ల ద్వారా తరలించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.















## టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్సీపీలోకి చేరిక

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చల్లా రామచంద్రా రెడ్డి స్వంత మండలంలోని రొంపిచెర్లలో కొందరు టీడీపీ కార్యకర్తలు జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ లోకి బుధవారం చేరారు. మండలంలోని పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీకి చెందిన గుర్రప్ప, మునిశేఖర, రమణ, రమేష్, గోపినాథ్ రెడ్డి లను జెడ్పీటీసీ వైఎస్సార్సీపీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు. మండలంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను పేదలకు మంజూరు చేశారని అన్నారు. మాకు టీడీపీ ప్రభుత్వ పాలనలో కన్నా వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలోనే వివిధ పథకాల ద్వారా లబ్ధి కలిగిందన్నారు. తాము మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ వెంకట మిథున్ రెడ్డి గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్సార్సీపీ జిల్లా యూత్ విభాగ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, శ్రీనాథ నాయుడు, వైఎస్సార్సీపీ నాయకులు కేశవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జాకీర్, ఆనంద, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న ప్రముఖులు

**చౌడేపల్లి మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం,అమ్మలు గన్న అమ్మ,కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ భోయకొండ గంగమ్మను జానపద మరియు సృజనాత్మకత రాష్ట్రచైర్మన్ కొండవీటి నాగభూషణం,రాష్ట్ర పాలఎరుకుల చైర్మన్ కుమార్ రాజ దర్శించుకున్నారు.ఈ సందర్భముగా ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి,కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి అమ్మవారి దర్శనానంతరం,అమ్మవారి చిత్ర పటం,తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం బోయకొండ సభ్యులు రాజేష్ దుశ్శాలువలతో వచ్చిన అథితులను సన్మానించారు.ఈ కార్యక్రమం లో విధ్యాసాగర్,లడ్డు రమణ,పుంగనూరు పట్టణ యువజన అధ్యక్షులు హేమ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## శివయ్య బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఆహ్వానం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మొదటి ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు శాసనసభ్యులు స్వగృహంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడంలో నేను కూడా ప్రథమంగ పాల్గొంటానని తెలియజేశారు. అదేవిధంగా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు, దేవస్థానం అధికారులు అందరూతో కలిసి మహాశివత బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు మున్నా రాయల్, బుల్లేట్ జయశ్యామ్, కొండూరు సునీత, రమాప్రభ, దేవస్థానం అధికారులు ఏఈఓ ధనపాల్, వెద పండితులు అర్ధగిరి, శ్రీనివాసమూర్తి శర్మ, పట్టణ ప్రముఖులు కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ జీతాలు రిలీజ్ చేయాలి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ జీతాలు రిలీజ్ చేయాలని అన్నా ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ స్వచ్ఛభారత్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య హాజరు అయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేసేటువంటి స్వచ్ఛభారత్ కార్మికులు ఉదయం 5 గంటలకు పనికి పోయి రాత్రి 7 గంటల వరకు పనిచేస్తున్న అధికారులు వారికి పెండింగ్లో ఉన్న 24 నెలల జీతాలు పెండింగ్లో ఉన్నవి జీతాలు రిలీజ్ చేయకుండా వారు కుటుంబాలు ఎలా పోషించుకోవాలి వారి జీవన ఆధార పరిస్థితి ఏంటి? అధికారులకు వారిపైన ఏమాత్రం సిద్ధ శుద్ధి లేదని అర్థమైంది గ్రామాలలో ప్రజానీకాన్ని అనారోగ్యాలు బారిన పడకుండా గ్రామ ప్రజానీకాన్ని కాపాడుతూ అక్కడ బ్రిక్ వాడలో చెత్తాచెదారం శుభ్రం చేస్తూ వీధిలైట్లు కుళాయిలు బాగు చేస్తూ గ్రామపంచాయతీ సెక్రటరీలు వీళ్లకు జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ మరోపక్క సర్పంచులు బెదిరిస్తూ వాలంటీర్స్ కానించి బెదిరిస్తున్నారు జీతాలు అడిగితే మీరు రేపు నుండి పనికిరావద్దండి మేము వేరే వాళ్ళని పెట్టుకుంటామని బెదిరిస్తున్నారు. మీరు ఇలా బెదిరిస్తే ఏఐటీయూసీ నాయకత్వం చూస్తూ ఊరుకోదు ప్రభుత్వం మెడల వంచి వారికి రావలసినటువంటి బకాయిలను రిలీజ్ చేపిస్తామని అధికారులను హెచ్చరిస్తున్నాం వారికి సంవత్సరానికి మూడు జతలు యూనిఫామ్ పెన్ ఆయిలు పొరకట్లు బ్లౌజులు బూట్లు సోపులు వారికి ఇవ్వాలని వారిని పారిశుద్ధ కార్మికులుగా గుర్తించాలని 2020లో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ గిరిజా శంకర్ గారు రిలీజ్ చేసినటువంటి జీవో ప్రకారంగా వారికి 15 ఫైనాన్స్ ప్రకారంగా పదివేల రూపాయలు వేతనాలు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది అయినా నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా 15 పైనుంచి జీతాలు ఇవ్వకపోగా వారికి 24 నెలలు పెండింగ్లో జీతాలు పెట్టడం జరిగింది. ఇప్పటికైనా డిపిఓ గారు బిఎల్పిఓ గారు అధికారులు వెంటనే వారికి పెండింగ్ జీతాలు రిలీజ్ చేయాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు అలాగే ఈ నెల 26వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నాం కార్మికులందరిని పెద్ద సంఖ్యలో సమీకరించి వారి సమస్యలపై పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి రోడ్డ గోపి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు మురళి, స్వచ్ఛభారత్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ అన్నాదరై, రామయ్య, ఆనందయ్య, సింగయ్య, జోతమ్మ తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా వాలంటీర్లకు వందనం కార్యక్రమం





శాంతిపురం మేజర్ న్యూస్: మండల పరిధిలోని చౌడంపల్లి హార్టికల్చర్ హబ్ లో నిర్వహించి వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కేఆర్ జె భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా తమకు లేని గౌరవం గుర్తింపు వాలంటీర్లకు ఈ ప్రభుత్వం ఇచ్చిందని ప్రజలు నేతలుగా తమను గుర్తించడం కన్నా వాలంటీర్లు చేస్తున్న సేవలను గుర్తించడం చరిత్రలో మరువలేమన్నారు. వారి సేవలకు గుర్తింపుగా ఈ ప్రశంస పత్రాలు, నగదు బహుమతి ప్రభుత్వం అందజేయడం హర్షణీయమన్నారు. ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి జగన్నాథ రథ చక్రాలుగా వాలంటీర్లను అభివర్ణించారు. రాష్ట్రంలో అవినీతి లేని పారదర్శక ప్రభుత్వానికి వెన్నుదన్నుగా వాలంటీర్లు నిలిచారని కొనియాడారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందజేయడంలో వారి కృషి ఎనలేనిదన్నారు. జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు అందుకు వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చంద్రబాబు చేసిన మోసాన్ని ఎండగట్టి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని కోరారు. వాలంటీర్లు క్షేత్రస్థాయిలో గట్టిగా కృషి చేయాలని సూచించారు. మండల కన్వీనర్ బుల్లెట్ దండ పాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రజాప్రతినిధికీ లేనంత పలుకుబడి పేరు ప్రఖ్యాతలు కేవలం వాలంటీర్లకు మాత్రమే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి జగనన్నకు అండగా నిలిచిన వాలంటీర్లకు సత్కారం చేయడం గర్వకారణమని అంటూ అందుకు వాలంటీర్లు అర్హులని ప్రస్తుతించారు. అనంతరం పలువురు వాలంటీర్లకు నేతలు ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేసి వారికి మేమెంటోలు బహుకరించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు సర్పంచులు, రాష్ట్ర జిల్లా వివిధ అనుబంధ వర్గాల డైరెక్టర్లు వైసిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.